## టీవీ నటుడు లోబోకు జైలు శిక్ష

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతితో పాటు పలువురు గాయపడటానికి కారణమైన టీవీ నటుడు ఖయూమ్ అలియాస్ లోబోకు కోర్టు ఏడాది జైలు శిక్ష విధించింది. ఈ మేరకు ఆయనకు శిక్షను విధిస్తూ గురువారం జనగామ కోర్టు తీర్పును వెల్లడించింది. వివరాల్లోకి వెళితే... 2018 మే 21న ఓ టీవీ ఛానల్ తరఫున వీడియో చిత్రీకరణ కోసం లోబో బృందం వేయిస్తంభాల గుడి, భద్రకాళి చెరువు, రామప్ప, లక్నవరం తదితర ప్రాంతాల్లో పర్యటించింది.


# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక








సూర్యాపేట | శనివారం | 30-08-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:167 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఉత్తరాఖండ్‌లో కుంభవృష్టి
# బీభత్సం

- రుద్రప్రయాగ్, చమోలీ జిల్లాలు అతలాకుతలం
- శిథిలాల కింద చిక్కుకున్న పలు కుటుంబాలు
- ఉప్పొంగుతున్న అలకనంద, మందాకిని నదులు
- నీట మునిగిన ఆలయం.. ఇద్దరి గల్లంతు



ఆగస్టు29,(నిజం చెప్తుతాం)
ఉత్తరాఖండ్‌ను కుంభవృష్టి కుదిపేసింది. రుద్రప్రయాగ్, చమోలీ జిల్లాల్లో ఆకస్మికంగా కురిసిన భారీ వర్షాల కారణంగా జనజీవనం స్తంభించిపోయింది. వరదలు, కొండచరియలు విరిగిపడటంతో పలు కుటుంబాలు శిథిలాల కింద చిక్కుకోగా, మరికొందరు గల్లంతయ్యారు. అనేక ఇళ్లు, వంతెనలు ధ్వంసమయ్యాయి.చమోలీ జిల్లా దేవల్ ప్రాంతంలోని మోపటాలో జరిగిన ఘటనలో తారా సింగ్, ఆయన భార్య గల్లంతయ్యారని అధికారులు తెలిపారు. ఇదే ప్రాంతంలో విక్రమ్ సింగ్ దంపతులు గాయపడ్డారు. వారి పశువుల పాక కూలిపోవడంతో దాదాపు 15 నుంచి 20 పశువులు మృత్యువాత పడ్డాయి.

## మూడవ అతిపెద్ద
# ఆర్థిక వ్యవస్థగా భారత్

### జపాన్, భారత్ కలిస్తే అద్భుతాలే: టోక్యోలో మోదీ

- టోక్యోలో ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రధాని మోదీ ప్రసంగం
- ప్రపంచమంతా ఇప్పుడు భారత్ వైపే చూస్తోందన్న ప్రధాని
- జపాన్ పర్యటనలో ఉన్న మోదీ... టోక్యోలో జరిగిన ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రసంగించారు
- "ప్రస్తుతం భారతదేశంలో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, పారదర్శక విధానాలు ఉన్నాయి



ఆగస్టు29,(నిజం చెపుతాం) భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచ దేశాలు కేవలం మన వృద్ధిని గమనించడమే కాకుండా మనపై గట్టి నమ్మకంతో ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జపాన్ పర్యటనలో ఉన్న మోదీ... టోక్యోలో జరిగిన ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రసంగించారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "ప్రస్తుతం భారతదేశంలో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, పారదర్శక విధానాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ మనదే" అని స్పష్టం చేశారు. దేశంలో పెట్టుబడులు కేవలం పెరగడమే కాకుండా, అవి రెట్టింపు అవుతున్నాయని ఆయన వివరించారు. భారత్, జపాన్ మధ్య భాగస్వామ్యం కేవలం వ్యూహాత్మకమే కాదని, అదొక స్మార్ట్ బంధమని ప్రధాని అభివర్ణించారు. ఈ రెండు దేశాల కలయిక ఆసియా శతాబ్దంలో స్థిరత్వం, వృద్ధి, శ్రేయస్సును నిర్దేశిస్తుందని ఆయన అన్నారు.సాంకేతిక రంగంలో భారత్, జపాన్ కలిసి పనిచేసే అవకాశాలపై మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఏఐ, సెమీకండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్, అంతరిక్ష రంగాల్లో భారత్ ఎంతో ధైర్యమైన, ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలు చేపట్టింది.

## సెప్టెంబర్ 14న రాష్ట్ర వ్యాప్తంగా జులూస్‌కు
# అనుమతి ఇవ్వాలి

- మిలాద్-ఉన్-నబీ వేడుకలపై సీఎంకు వినతిపత్రం అందజేత
- ప్రాచీన మసీదులు, దర్గాల అలంకరణకు ఉచిత విద్యుత్ కోరిన నేతలు
- రేవంత్ రెడ్డిని కలిసి, కీలక విన్నపం చేసిన ఒవైసీ సోదరులు



హైదరాబాద్,ఆగస్టు29,(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఆ పార్టీ శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగా జరిగిన ఈ సమావేశంలో, త్వరలో జరగనున్న మిలాద్-ఉన్-నబీ పర్వదినం ఏర్పాట్లకు సంబంధించి పలు కీలక విజ్ఞప్తులతో కూడిన వినతిపత్రాన్ని వారు సీఎంకు అందజేశారు.మర్కజీ మిలాద్ జులూస్ కమిటీ సభ్యులతో కలిసి సీఎంను కలిసిన ఒవైసీ సోదరులు, పండుగ సందర్భంగా ప్రభుత్వం తరఫున సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా, హైదరాబాద్‌లోని ప్రాచీన మసీదులు, దర్గాలను విద్యుద్దీపాలతో అలంకరించేందుకు అవసరమైన విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేయాలని తమ వినతిపత్రంలో వారు విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా, రాష్ట్రవ్యాప్తంగా మిలాద్-ఉన్-నబీ జులూస్ (శోభాయాత్ర) శాంతియుతంగా నిర్వహించుకునేందుకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. కమిటీ సభ్యులు చేసిన విజ్ఞప్తుల పట్ల రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్టు సమాచారం.

## గ్రామీణ వైద్య సేవలకు
# మహర్దశ

- ఏపీ వ్యాప్తంగా 4,472 విలేజ్ క్లినిక్‌ల ఏర్పాటు
- రూ.1,129 కోట్ల వ్యయంతో విలేజ్ క్లినిక్‌ల నిర్మాణం
- ఏడాది లోపు నిర్మాణాలు పూర్తి చేయాలన్న మంత్రి సత్యకుమార్

అమరావతి,ఆగస్టు29,(నిజం చెప్తుతాం)



ఆంధ్రప్రదేశ్ లో ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. ఈ క్రమంలో 4,472 గ్రామాల్లో విలేజ్ క్లినిక్‌ల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దాదాపు రూ.1,129 కోట్ల వ్యయంతో సొంత భవనాలను నిర్మించనున్నారు. విలేజ్ క్లినిక్ నిర్మాణ పనులను ఏడాదిలోపు పూర్తి చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. విలేజ్ క్లినిక్‌ల నిర్మాణంతో గ్రామీణ వైద్య సేవలకు మహర్దశ రానుందని ఆయన పేర్కొన్నారు.

## సెప్టెంబర్‌లో బ్యాంకులకు
# సెలవుల జాతర


- ఏకంగా 14 రోజుల బంద్..
- తెలుగు రాష్ట్రాల్లో సెప్టెంబర్ 5న మిలాద్-ఉన్-నబీ సందర్భంగా సెలవు
- ఆన్‌లైన్, మొబైల్ బ్యాంకింగ్ సేవలకు అంతరాయం ఉండదంటున్న బ్యాంకులు




న్యూఢిల్లీ,ఆగస్టు29,(నిజం చెపుతాం) బ్యాంకు పనుల కోసం తరచూ బ్రాంచీలకు వెళ్లేవారికి ఇది ముఖ్య గమనిక. సెప్టెంబర్ నెలలో దేశవ్యాప్తంగా బ్యాంకులకు భారీగా సెలవులు రానున్నాయి. పండుగలు, వారాంతాలతో కలిపి మొత్తం 14 రోజుల పాటు వివిధ రాష్ట్రాల్లో బ్యాంకులు మూసి ఉండనున్నాయి. ఈ మేరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) విడుదల చేసిన సెలవుల క్యాలెండర్‌లో వెల్లడించింది. అయితే, ఈ సెలవులన్నీ అన్ని రాష్ట్రాలకు వర్తించవని కస్టమర్లు గమనించాలి. సెప్టెంబర్ నెలలో పండుగలు, ఇతర ప్రత్యేక రోజుల కారణంగా మొత్తం 9 రోజులను ఆర్బీఐ సెలవులుగా ప్రకటించింది.

## ఉక్రెయిన్ భారీ నౌకను నీట ముంచిన రష్యా..

- ఉక్రెయిన్ కు చెందిన అతిపెద్ద నౌకలలో ఒకటి సింపరోపోల్
- ఒడెస్సా తీరానికి సమీపంలో ఉండగా రష్యా దాడి
- ఒకరి మృతి, పలువురు నావికులకు గాయాలు



ఆగస్టు29,(నిజం చెప్తుతాం)
ఉక్రెయిన్ పై రష్యా దాడులు కొనసాగుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వం జరిపినా రష్యా తన దూకుడు తగ్గించలేదు. తాజాగా ఉక్రెయిన్ లోని భారీ నౌకలలో ఒకటైన 'సింపరోపోల్'పై సముద్ర డ్రోన్లతో విరుచుకుపడింది. ఒడెస్సా తీరంలో మోహరించిన ఈ భారీ నౌకను రష్యా డ్రోన్ ఢీ కొట్టి పేలిపోయింది. దీంతో నౌక సముద్రంలో మునిగిపోయింది. ఈ దాడికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. రష్యా దాడిని ఉక్రెయిన్ కూడా ధ్రువీకరించింది. ఈ ఘటనలో ఒక నావికుడు చనిపోయాడని, మరికొందరు గాయపడ్డారని వెల్లడించింది. సముద్రంలో గల్లంతైన వారిని కాపాడేందుకు రెస్క్యూ కొనసాగిస్తున్నట్లు పేర్కొంది. 2019 తర్వాత ఉక్రెయిన్ నావికాదళంలోకి ఎంట్రీ ఇచ్చిన భారీ నౌక 'సింపరోపోల్'ను రష్యా డ్రోన్లు కూల్చేశాయి. కీవ్ లోని రెండు డ్రోన్ల తయారీ కేంద్రాలపైనా రష్యా క్షిపణి దాడి చేసిందని ఉక్రెయిన్ రాజకీయ నాయకుడు ఇగార్ జింకెవిచ్ పేర్కొన్నారు.

## సీఎస్ రామకృష్ణారావు
# సర్వీసు పొడిగింపు

- రామకృష్ణారావు సర్వీసును పొడిగించాలని తెలంగాణ ప్రభుత్వం విజ్ఞప్తి
- సర్వీసును పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- వచ్చే ఏడాది మార్చి వరకు సీఎస్‌గా కొనసాగనున్న రామకృష్ణారావు



02

## హైడ్రా పనితీరుపై హైకోర్టు
# ప్రశంసలు

- రాంనగర్‌లో రోడ్డును ఆక్రమించి కట్టిన వాణిజ్య భవనం కూల్చివేత
- కూల్చివేతపై బిల్డర్ పిటిషన్.. విచారణలో కోర్టు కీలక వ్యాఖ్యలు
- అక్రమ కట్టడాల తొలగింపులో హైడ్రా సేవలు అవసరమన్న న్యాయస్థానం



హైదరాబాద్,ఆగస్టు29,(నిజం చెపుతాం) నగరంలో రోడ్లపై ట్రాఫిక్‌కు అడ్డంకిగా ఉన్న అక్రమ కట్టడాలను తొలగించడంలో హైదరాబాద్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (హైడ్రా) కీలక పాత్ర పోషిస్తోందని తెలంగాణ హైకోర్టు ప్రశంసించింది. హైదరాబాద్‌ను పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు హైడ్రా చేస్తున్న కృషిని అభినందించింది. అక్రమ నిర్మాణాల తొలగింపు విషయంలో హైడ్రా సేవలు ఎంతో అవసరమని జస్టిస్ బి. విజయ్‌సేన్‌రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం గురువారం అభిప్రాయపడింది.

## కాంగ్రెస్ అబద్ధాలను బయటపెట్టిన
# కాగ్ నివేదిక

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వంతన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఉద్దేశపూర్వకంగా తప్పుడు వాదనలు వ్యాప్తి చేస్తోందని, రాష్ట్ర రుణ భారాన్ని పెంచుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు( ఆరోపించారు. బదులుగా, ప్రభుత్వం తన తప్పుడు సమాచార ప్రచారాన్ని ఆపివేసి, ఆర్థిక దుర్వినియోగాన్ని వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కాలమ్‌లలో వచ్చిన వార్తా కథనాలపై రామారావు స్పందిస్తూ, తెలంగాణ ప్రతి నెలా రుణ వడ్డీకి రూ.7,000 కోట్లు చెల్లిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులు తప్పుడు ప్రకటనలు చేశారని అన్నారు. తాజా కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్ నివేదిక అబద్ధాలను బయటపెట్టిందని, రాష్ట్రం నాలుగు నెలల్లో రూ.9,355 కోట్లు మాత్రమే చెల్లించిందని, అంటే నెలకు సగటున రూ.2,300 కోట్లు చెల్లించిందని ఎత్తి చూపారు.

# తెలంగాణ సీఎస్ రామకృష్ణారావు సర్వీసు పొడిగింపు

తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామకృష్ణారావు సర్వీసును పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఎస్ రామకృష్ణారావు పదవీకాలం ఈ నెల 31తో ముగియనుంది. పదవీ విరమణ చేయవలసి ఉండగా, ఆయన సర్వీసును పొడిగించాలని డీవోపీటీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోరింది. రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు కేంద్రం మరో ఏడు నెలల పాటు రామకృష్ణారావు సర్వీసును పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దీనితో 2026 మార్చి వరకు రామకృష్ణారావు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కొనసాగనున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం





**- సమృద్ధిగా ఉపాధి...!!శరవేగంగా అభివృద్ధి....!!!**
**- "జనహిత మార్నింగ్ వాక్"తోమారనున్న పల్లెల రాత..**
**- శాసన సభ్యులు లినేనావత్ బాలు నాయక్**

డిండి ఆగస్టు 29, నిజంచెపుతాం:డిండి (గుండ్లపల్లి) మండల కేంద్రంలో నేడులి"జనహిత ఎమ్ ఎల్ ఏ మార్కింగ్ వాక్ విత్ పీపుల్" కార్యక్రమంలో భాగంగా వివిధ కాలనీలో ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖల అధికారులతో కలసి పర్యటించి,గ్రామ ప్రజలకు నేరుగా కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని అక్కడిక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకోవడం, తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమంనిర్వహిస్తున్నట్లు శాసన సభ్యులు తెలిపారుప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందించడం, ప్రజాక్షేత్రంలోకి అధికారులను తీసుకువెళ్లడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు.పేద ప్రజలకు అండగా, ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్లతో పేద ఇంటి కల సహకారం అయింది అని హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు.డిండి మండల కేంద్రంలోని దర్గా వీధిలో నూతనంగా 13లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ పూర్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, అన్ని విభాగాల అధికారులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు యూరియా అందించే బాధ్యత ప్రభుత్వాలదే

**- యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి గురుజ రామచంద్రం**

మునుగోడు ఆగస్టు 29 నిజం న్యూస్): తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మునుగోడు మండల కేంద్రంలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు భారీ ఎత్తున మునుగోడు అంబేద్కర్ చౌరస్తాలో భారీగా ధర్నా చేపట్టి ప్రభుత్వాలకు నిరసన కార్యక్రమం తెలియజేశారు. తనంతరం స్థానిక తాసిల్దార్ కు మెమొరం ఇచ్చి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురిజ. రామచంద్రం ముఖ్య అతిథిగా పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని వ్యవసాయ రంగంపై నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని ఇప్పుడు రైతులకు అడుగు మందు యూరియా అత్యంత అవసరమని ఆరుగాళ్ళం కష్టపడి పండిద్దామన్న పంటకు సరైన ఎరువులు యూరియా అందుబాటులో లేనందున రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ప్రభుత్వాలు అధికారులు చొరవ తీసుకొని వ్యవసాయ పరపతి సంఘాలలో రైతులకు సరిపడా అడుగు మందు యూరియా నిల్వ ఉంచాలని ప్రతి రైతుకు సరిపడా యూరియా అందించాలని ప్రభుత్వాలు యూరియా రైతులకు అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందారని ఇదే అదును చూసుకొని ప్రైవేటు వ్యక్తులు తక్కువ ధరకు ఉన్న యూరియో బ్లాక్ మార్కెట్ చేసి అధిక ధరలకు అమ్ముతున్నారని రైతులు గత్యంతరం లేక ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయించాల్సిన అవసరం పరిస్థితి ఉందని అందుకని ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సరిపడా యూరియా అడుగు మందులు నిల్వ ఉంచి రైతులకు సబ్సిడీ మీద




ఎరువుల అందించాలని మరియు ఈ రెండు మూడు రోజుల్లో కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఏరియా సర్వే చేసి నష్టపోయిన రైతుకు ఎకరాకు 25 వేల రూపాయలు ఇవ్వాలని రైతులను ఆదుకోవాలని ఇల్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించి ప్రభుత్వ కట్టించాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి టి. వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బులుగూరు నరసింహ, మండల కార్యదర్శి చాపల శ్రీను, జిల్లా కౌన్సిల్ సభ్యులు బిలాలు, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బండమీది యాదయ్య, మందుల పాండు, మాజీ జెడ్పిటిసి కోసుకొండ లింగయ్య, మండల కార్యవర్గ సభ్యులు, %ఎ%. వెంకన్న, కైలాసు, మల్లమ్మ, దుబ్బ వెంకన్న, మండల రైతు సంఘం నాయకులు రైతులు పాల్గొన్నారు...

# ఆర్థిక సాయం అందజేసిన జెల్ల పరమేష్ గౌడ్

రాజపేట,ఆగస్టు29(నిజంచెపుతాం)మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన ఆముదల రమేష్ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను శుక్రవారం సామాజిక వేత్త,జెల్ల ఫౌండేషన్ చైర్మన్ జెల్ల పరమేష్ గౌడ్ పరామర్శించి,జెల్ల ఫౌండేషన్ తరుపున రూ.5 వేలు మరియు 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో జెల్ల యూవసేన సభ్యులు జెల్ల కర్ణాకర్,కొత్తపల్లి ప్రసాద్,ఓరుగంటి నాగరాజు,రంగ బాలనర్సు, ఎండీ యాకుబ్ తదితరులు ఉన్నారు.



# పండెం సుకేందర్ రెడ్డి గణపతి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమం

ఏదుల మండలం రిపోర్టర్ (నిజం చెపుతాం )ఆగస్టు 29 ఈకార్యక్రమానికి 8,000/- రూపాయలు ఇవ్వడం జరిగింది. పండెం సుకెందర్రెడ్డి అన్న గారికి ఏ పనిలో అయిన విజయం చేకూరాలని ఆగణనాథుని కోరుతున్నాం కాంగ్రెస్ నాయకులు రాముడు యాదవ్ రమేష్ యాదవ్ సుబ్బయ్య యాదవ్ జానకి రాముడు యాదవ్ పాల్గొన్నారు శ్రీరామ కాలనీ యూత్ ఆధ్వర్యంలో భాగంగా అన్నదాన కార్యక్రమానికి ఈ కమిటీ సభ్యులందరూ ఆహ్వానం



# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి జూపల్లి





**- రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 29 (నిజం చెపుతాం)శుక్రవారం మంత్రి వనపర్తి జిల్లా పానగల్, చిన్నంబావి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి స్వంత గ్రామం అయిన పెద్ద దగడలో పురాతన రాజుల కాలం నాటి శ్రీ తిరుమల నాథ స్వామి దేవాలయ అభివృద్ధికి 4.00 కోట్లు మంజూరు చేసిన ఉత్తర్వు కాపీలను దేవాలయ కమిటీకి అప్పగించారు. గ్రామంలో వివాహాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు మల్టీలేవల్ కల్చరల్ ఆడిటోరియం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నెలరోజుల్లో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించి ఆరు నెలల్లో ప్రారంభోత్సవం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.కొల్లాపూర్ నియోజకవర్గంలో రోడ్లు బాగు చేయించడం, డబుల్ రోడ్లు వేయడానికి రూ.200 కోట్లు మంజూరు చేయించుకోవడం జరిగిందని, అందులో భాగంగ చిన్నంబావి మండలములో సైతం అన్ని రోడ్లు వేయించడం జరుగుతుందని తెలియజేశారు.అంతకు ముందు మంత్రి స్వామి వారిని దర్శించుకోగా దేవాలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు రాని వారికి ప్రత్యేకంగా అదనంగా ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయించుకొని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్,చెక్కుల పంపిణీ

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 29 (నిజం చెపుతాం)వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి శుక్రవారం రోజు వనపర్తి పట్టణం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని వనపర్తి పట్టణం మరియు వనపర్తి మండలంకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం మీరు గెలిపించిన మీ పెద్ద కొడుకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల క్షేమం కొరకు సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అదే విధంగా పరిపాలన కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల కన్నా ముందు చెప్పిన మాట ప్రకారం సంక్షేమ ఫలాలు అమలు చేయడం జరిగింది 10 లక్షలకు ఆరోగ్య భీమా,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 కే గ్యాస్ సిలిండర్, రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,పేద కుటుంబాలకు 6 కిలోలు సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, నియోజకవర్గంలోని సీసీ రోడ్లు డ్రైనేజీ వీధిలైట్లు పెన్షన్లు వనపర్తి నియోజకవర్గంలోని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి తన సొంత డబ్బులతో అభయ హస్తం పేరిట 5వేల రూపాయలు వనపర్తి ప్రజలకు అందించడం జరుగుతుంది హామీలు ఇచ్చిన ప్రతి పథకం ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్లడం జరుగుతుంది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇట్టి



కార్యక్రమంలో డిసిసిబి జిల్లా అధ్యక్షులు మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ పెబ్బేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని రెడ్డి వనపర్తి మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ పెద్దల తో పాటు,వైస్ చైర్మన్ లు,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సింగిల్ విండో అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మాజీ పట్టణ కౌన్సిలర్లు, ఆయా మండలాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, మహిళా సోషల్ మీడియా అధ్యక్షురాలు, మహిళా సంఘం సభ్యురాలు, ఎన్ ఎస్ యు ఐ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యం లో పండ్ల పంపిణీ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 29 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం బర్దిపూర్ గ్రామం లో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా బర్దిపూర్ చెరువు అలుగు పారి ఎక్కువ మొత్తంలో లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు రావడంతో దిగువన ఉన్న కాలనీవాసులకు చేయూతనిస్తూ మరి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి ప్రొద్దున బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నీరడి. పద్మారావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో( మాజీ) జడ్పిటిసి.దాసరి లక్ష్మీ నరసయ్య,మాజీ మండల పార్టీ అధ్యక్షులు.శక్కరికొండ కృష్ణ,మాజీ ఎంపిటిసి.వడ్డం నరసయ్య,(మాజీ) సర్పంచ్. గొల్లపల్లి లింగం,(మాజీ) సర్పంచ్.నల్లవెల్లి.సాయిలు, మాజీసర్పంచ్ తాండ్ర అంజయ్య,ఈగ. గంగారెడ్డి,సుంకరి పద్మారావు,నీరడి.సురేష్, నీరడి.ప్రభాకర్,నీరడి జాన్ బాబు,నీరడి.నవీన్,ఆసది నవీన్,సుంకరిమోహన్,సాకలి శ్రీనివాస్,ప్రభు కిషన్, మహేందర్,అంబేద్కర్ కాలనీవాసులుగ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ ధార్మిక సంఘం నాయకులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 29( నిజం చెపుతాం) డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన%అ% డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ డివిజన్ ధార్మిక సంఘం నేతలు.ఈ సందర్భగా డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ లో గల హనుమాన్ దేవాలయం లో జరుగు నవంబర్ 2 వ తేదీన జరిగే సామూహిక కోటి దీపోత్సవ పూజలు లో ముఖ్య అతిథిగా రావాల్సిందిగా కోరడం జరిగిందిఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు కాసం మహిపాల్ రెడ్డి , మురళి పంతులు, కృష్ణమూర్తి, నర్సింగ్ రావు, చంద్ర కుమార్, మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.



# హెచ్ బి కాలనీ కమ్యూనిటీ హాల్ వేలంపాట ను ఆపాలని హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ ఐఏఎస్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 20 (నిజం చెపుతాం) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డి ల తో కలిసి వినతి పత్రం అందజేసిన హెచ్ బీ కాలనీ ఫేజ్-1 అండ్ ఫేజ్-2 కాలనీల సంక్షేమ సంఘ ప్రతినిధులు. హెచ్ బి కాలనీ కమ్యూనిటీ హాల్ ను హౌసింగ్ బోర్డు డిపార్ట్మెంట్ వారు వేలం వేయుటకు నిర్ణయం తీసుకొని ముందస్తు జాగ్రత్తగా కాలనీల సంక్షేమ సంఘాలకు కెవిఎట్ పిటిషన్ వేసి నోటీసులు ఇవ్వడం జరిగిందని, ఈ కమ్యూనిటీ హాల్ వేలం ప్రక్రియని నిలుపుదల చేసి, ఈ కమ్యూనిటీ హాల్ ని కాపాడి జీహెచ్ఎంసీ కి అప్పగించి స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కోరడం జరిగింది. హౌసింగ్ బోర్డ్ డిపార్ట్మెంట్ వారు అట్టి కమ్యూనిటీ హాల్ ను అమ్మడానికి నిర్ణయించి ముందు జాగ్రత్తగా



మా పై కెవిఎట్ పిటిషన్ ఫైల్ చేసి, స్థానిక కాలనీల సంక్షేమ సంఘాలకు నోటీసులు ఇవ్వడం జరిగింది. చొరవ తీసుకొని ఈ కమ్యూనిటీ హాల్ వేలం ప్రక్రియని నిలుపుదల చేసి, ఈ కమ్యూనిటీ హాల్ ని కాపాడవలసిందిగా కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డి ల తో కలిసి తెలపడం జరిగింది. ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ సానుకూలంగా స్పందించి ఈ సమస్యపై సమగ్ర పరిశీలన చేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫేజ్-2 అధ్యక్షులు వెంకటాచారి, ఫేజ్-1అధ్యక్షులు శివరాంప్రసాద్, గోవిందరెడ్డి, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ ఉప్పల్ ప్రధాన రహదారి కల్వర్టు పనులు పూర్తి కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 29( నిజం చెపుతాం) చిల్కానగర్ ఉప్పల్ ప్రధాన రహదారి బాక్స్ కల్వర్టు పనులు పర్యవేక్షించిన చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం వారు మాట్లాడుతూ చిల్కానగర్ ఉప్పల్ ప్రధాన రహదారి బాక్స్ కల్వర్టు పనులను సుమారు 17 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించడం జరిగిందని బీరప్ప గడ్డ కాలనీలలో నుండి వచ్చే వర్షపు నీరు ఇరిగేషన్ నాలాలో వెళ్ళుటకు శాశ్వత పరిష్కార దిశగా ఈ కల్వర్టు ఏర్పాటు చేయడం జరిగిందని, సుమారు నెలరోజుల నుంచి ఈ కల్వర్టు పనులు జరుగుతున్నాయని వర్షం భావం వల్ల తరచుగా వర్షం పడడం కొంచెం ఆలస్యమైనందున ప్రజలకు అసౌకర్యం కలిగినందుకు చింతిస్తూ పది రోజుల క్యూరింగ్ లో భాగంగా వారం రోజుల వరకు క్యూరింగ్ చేపట్టి టూవీలర్లకు కల్వర్టు ఓపెన్ చేసి వెసులుబాటు కల్పించమని తదుపరి మూడు రోజుల తర్వాత మొత్తం కల్వర్టుని ఓపెన్



చేయాల్సిందిగా ఏఈ రాధికా కు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో ఏ ఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్,శ్రీనగర్ కాలనీ అధ్యక్షులు, కాలనీ సభ్యులు మొదలగురు పాల్గొన్నారు

# ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ పై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 29( నిజం చెపుతాం)నారాయణపేట జిల్లాలో ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ మూడు రోజుల ఓరియంటేషన్ కార్యక్రమాన్ని %ఖూఔ=ూ యతీ ఎశీశ్రీశ్రీఖస్త్రవ% నారాయణపేట నిర్వహించడం జరుగుతుంది రెండో రోజు హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజులు శిక్షణను ఉద్దేశించి మాట్లాడుతూ నూతనంగా ఆరో తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ ప్రవేశపెట్టడం జరిగింది డాటా సైన్స్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కోడింగ్ డిజైన్ థింకింగ్ డిజిటల్ టెక్నాలజీ అనే అంశాల ఈ శిక్షణలో19 పీఎం శ్రీ పాఠశాలల నుండి 83 సైన్స్ మరియు గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఇందులో భాగంగా సైన్స్ ఉపాధ్యాయులు ( భౌతిక మరియు జీవశాస్త్రం) మరియు గణిత ఉపాధ్యాయులు ఇక్కడ నేర్చుకున్నటువంటి విషయాలన పాఠశాలల్లో విద్యార్థులకు



విషవగాన కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ విద్యాసాగర్ జిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్ శిక్షణ డిఆర్పిలు నారాయణ ప్రవీణ్ తిప్పన భాస్కర్ మల్లికార్జున్ డాటా ఎంట్రీ ఆపరేటర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలి...

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 29 ( నిజం చెపుతాంమండల కేంద్రాలు, గ్రామ పంచాయతీ లు, వార్డుల వారీగా విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితా పై అభ్యంతరాలను ఈ నెల 30 వరకు స్వీకరించడం జరుగుతుందని, అభ్యంతరాల పరిష్కారం అనంతరం వచ్చే నెల 2 న వార్డు, గ్రామ పంచాయతీల వారీగా ఫోటోతో కూడిన తుది ఓటరు జాబితాను వెల్లడిస్తామని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లో వార్డుల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితాను అనుసరించి ఓటర్లు, పోలింగ్ కేంద్రాల వివరాలను ఈ నెల 28 న ప్రదర్శించడం జరిగిందన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాల విషయంలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా ఈ నెల 30 వరకు స్వీకరించడం జరుగుతుందని, 31న డీ పీ వో ఆధ్వర్యంలో అభ్యంతరాల పరిష్కారం జరుగుతుందని, అనంతరం సెప్టెంబర్ 2 న తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని ఆమె



తెలిపారు. జిల్లాలోని ధన్వాడ, మరికల్, ఊట్కూర్ మండలాలలో 650 మంది ఓటర్లకు మించి ఉన్న పోలింగ్ కేంద్రాలు 8 ఉన్నాయని, అభ్యంతరాల స్వీకరణ తర్వాత ఆయా పోలింగ్ కేంద్రాల పై తుది నిర్ణయం తీసుకుందామని సమావేశంలో నిర్ణయించారు. ఈ నెల 30న( శనివారం ) మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆ సమావేశంలో పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితా పై అభ్యంతరాలు తెలపవచ్చని కలెక్టర్ తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను ఈ నెల 31 న పరిష్కరించి తుది ఓటరు జ

# ఏఆర్ఎస్ఐ ని సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

ఇచ్చోడ ఆగస్టు 29,(నిజం చెబుతాం) ఇచ్చోడ కేంద్రంలోని అడేగామ(కే) గ్రామానికి చెందిన కొత్తూరీ రమేష్ కు ఏఆర్ఎస్ఐ గా ప్రమోషన్ రావడం జరిగింది. కావున కొత్తూరి రమేష్ కీ శుభాకాంక్షలు తెలుపుతూ శుక్రవారం ఎమ్మార్పీఎస్ అదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు



బర్కుంట సుభాష్ సాల్వతో సన్మానించారు. కార్యక్రమం లోఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నల్ల గంగన్న, బర్కుంట ఎర్రయ్య, నడుకుంటఆశన్న, దర్శనాల పోశెట్టి, మడుగుండ్ల నర్సయ్య, బర్కుంట లస్మన్న, ఆడెల్లు తదితరులున్నారు.

# పాదయాత్ర నిర్వహించిన అంబర్ పెట్ నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్

అంబర్పేట్: ఆగస్టు 29( నిజం చెపుతాం )ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి అంబర్ పెట్ డివిజన్ లోని నరేంద్ర నగర్ లో పాదయాత్ర నిర్వహించి స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలని అడిగి తెలుసుకుని, స్థానికంగా డ్రైనేజీ సమస్య చాలా తీవ్రంగా ఉడడంతో సంబంధిత వాటర్ వర్క్స్ అధికారులని పిలిపించి డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారం కొరకు కావలసిన ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే పనులను ప్రారంభించాలని,డ్రైనేజీ పనులు అయిన వెంటనే నూతన సీసీ రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు స్థానిక బస్తీ మహిళల సమస్యలు తెలుసుకొని అర్హులైన వారికి పింఛన్లు నూతన రేషన్ కార్డులు త్వరిత గతిన వచ్చే విధంగా అధికారులతో మాట్లాడుతానని వారికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ జిఎం శ్రీధర్ రెడ్డి,ఏఈ ప్రదీప్



కుమార్,వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్,సంబంధిత సిబ్బంది బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక బస్తి పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును మార్పిడి చేసిన వ్యక్తులు అరెస్టు

ఇచ్చోడఆగస్టు 29,(నిజం చెబుతాం) ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో కథం వనిత ,కదం సుభాష్ ఆడేగామ (బి) గ్రామం నుండి వారి ప్రమేయం లేకుండా వారి ఓట్లు ఇచ్చోడ గ్రామానికి బదిలీ అయ్యాయి అని మండల తహసిల్దార్ సత్యనారాయణరావు దరఖాస్తు మేరకు ఇచ్చోడ పోలీస్ స్టేషన్లో ఫోర్జరీ సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. అయితే విచారణ బుధవారం రోజున నిందితులను పట్టుకొని విచారించగా వారు కదం విశాల్, సిందే అచ్యుత్, కదం ధనరాజ్ నకిలీ రెసిడెన్షియల్ సర్టిఫికెట్ తయారుచేసి ఎలక్ట్రోరల్ పోర్టల్ లో ఫారం -8 లో అప్లయ్ చేసి రెవెన్యూ అధికారుల సహాయంతో ఓటు హక్కు అడేగామ (బి) గ్రామం నుండి ఇచ్చోడ గ్రామం కు మార్చడం జరిగింది. ఇందుకు సహకరించిన



ఆర్ఐ ఇచ్చోడ హుస్సేన్ ను కూడా నిందితుడుగా చేశారు. ప్రాథమిక విచారణ అనంతరం కదం విశాల్, సిందే అచ్యుత్, కదం ధనరాజ్, హుస్సేన్ లను రిమాండ్ కు తరలించడం జరిగినది అన్నారు. ఇంకా దర్యాప్తు కొనసాగుతున్నది విచారణ అనంతరం పూర్తి వివరాలు తెలపడం జరుగుతున్నాయి అని ఇచ్చోడ సీఐ బండారీ రాజు తెలిపారు.

# మథుర లబాన సమాజ ఆదిలాబాద్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**- .మథుర సభ్యులను అభినందించిన ఎంపి గోడం నగేష**

ఇచ్చోడ ఆగస్టు 29,(నిజం చెబుతాం) ఆదిలాబాద్ జిల్లా మథుర లబాన సమాజ నూతన కమిటీ సభ్యులు శుక్రవారం ఆదిలాబాద్ ఎంపి గోడం నగేష్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. అనంతరం వారిని ఎంపి నగేష్ అభినందించి జిల్లా అధ్యక్షుడిని శాలువతో సత్కరించారు. అనంతరం కమిటీ సభ్యులు తమ సమాజ స్థితిగతులను, వేషభూషణ గురించి ఎంపికి వివరించారు చెప్పారు.తమ సమాజ అభివృద్ధికి, తమ ప్రధాన లక్ష్యమైన ఎస్టీ జాబితాలో చేర్చడం ఆవశ్యకత గురించి సవివరంగా వివరించారు.ఈ కార్యక్రమం లో ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సాబ్లే అమర్ సింగ్, ఉపాధ్యక్షులు పద్వాల్ సర్దార్ సింగ్, పద్వాల్ ఫత్తు సింగ్, ప్రధాన కార్యదర్శి అజడే కేవల్ సింగ్, కార్యదర్శి పద్వాల్ నానక్ సింగ్, సోషల్ మీడియా కన్వీనర్ సాబ్లే సంతోష్ సింగ్, కోశాధికారి సాతల్యా, కార్యదర్శి



పద్వాల్ హుషార్ సింగ్, సభ్యులు సాబ్లే రాంచంద్, చౌహన్ ప్రేమ్ సింగ్, సలహాదారులు చౌహన్ కైలాష్ సింగ్, మోహన్ సింగ్ అడ్వకెట్, నిస్తే దిగంబర్, సాబ్లే రాయిమాల్ సింగ్, గులాబ్ సింగ్, పద్వాల్ సంతోష్, టాక్కడ రమేష్, హుషార్ సింగ్, గణేష్, గోవన్, గోతి సర్దార్ సింగ్,సాబ్లే పాచ్చు సింగ్, సాబ్లే ప్రేమ్ సింగ్, సమాజ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 29 (నిజం చెపుతాం) నిర్మల్ జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా (మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి) జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం యన్.టి.ఆర్ మినీ స్టేడియంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత సంవత్సరం రాష్ట్ర స్థాయిలో జరిగిన సీయం కప్ పోటీల్లో ప్రతిభ కనబరిచి పథకాలు సాధించిన క్రీడాకారులను అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు సన్మానించారు ఈ సందర్భంగా డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, మేజర్ ధ్యాన్‌చంద్ భారత క్రీడలకు చేసిన సేవలు అమోఘమని ఆయన స్ఫూర్తితో ప్రతి క్రీడాకారుడు కృషి చేస్తే అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించడం సాధ్యమని అన్నారు. జిల్లాలో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి క్రీడల శాఖ కృషి చేస్తుందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, క్రీడల వల్ల శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందని,యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు.హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు పాకాల రాంచందర్, ఒలింపిక్ అసోసియేషన్ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి,



అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పద్మనాభ గౌడ్, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ అన్నపూర్ణ గౌడ్, ట్రస్మా అధ్యక్షులు చంద్ర గౌడ్, పెటా సెక్రటరీ భోజన్న, పెటా అధ్యక్షుడు భూక్యా రమేష్ తదితరులు క్రీడల ప్రాధాన్యాన్ని వివరించారు. జిల్లా వ్యాప్తంగా పీడీలు, పీఈటీలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఇచ్చోడ ఆగస్టు 29,(నిజం నిజం చెబుతాం) ఇచ్చోడ మండల కేంద్రంలోని వర్షాకాలం సీజనల్ వ్యాధులపై ఆప్రముత్తంగా ఉండాలని ,వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ శనివారంటీజీటీడబ్ల్యూఆర్ జెసి పాఠశాలలో మెడికల్ క్యాంపు నిర్వహింస్తు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాంపులో 37 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.7 మంది విద్యార్థుల రక్త నమూనాలు సేకరించారు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, డయోరియా, చికెన్ గునియా లాంటి వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యంఓ ప్రశాంత్, ఎంఎల్ హెచ్ పి రాథోడ్ కైలాష్, హెచ్ ఏ స్రవంతి, ఏఎన్ఎం,



ఆశా, కార్యకర్త లు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మీ పిల్లల ఆధార్ అప్‌డేట్ చేశారా?...

# ఫోటో- వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం...





**- అన్ని దానాలకన్నా అన్నదానం మిన్న..**
**-సిఐ నాగబాబు.. ఎస్సై రంజిత్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సి ఐ పాటి నాగబాబు అన్నారు. వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఎండిఓ కార్యాలయం ఎదుట మణుగూరు ఫోటో%వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎనిమిది సంవత్సరాలుగా వినాయక చవితి త్రి రాత్రి ఉత్సవాలను ఘనంగా చేస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అన్నదాన కార్యమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని సి ఐ నాగబాబు,ఎస్సై రంజిత్ లు ప్రారంభించారు.సమాజంలో తమ వృత్తిలో ఎంతో బిజీగా ఉంటూనే ఇలాంటి దైవ కార్యక్రమాలు చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్న మణుగూరు ఫోటో%వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ను ఆయన అభినందించారు.అనంతరం వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు.. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన అందరికీ మండల ఫోటో గ్రాఫర్స్ కృతజ్ఞతలు తెలిపారు. సుమారు రెండు వేలమంది భక్తులకు పైగా అన్న ప్రసాదాన్ని స్వీకరించారని కమిటీ సభ్యులు తెలిపారు... ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వి. కృష్ణ మోహన్, పి.శ్రీనివాస్, శ్రీనివాస్ (అఖిల) , వెంకట్, ఆనంద్,శ్రీ హరి, సురేష్, సాగర్, తులసి రాం, పి. కృష్ణ మరియు సంఘ నాయకులు, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు..

# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన..





రామగుండం ఆగస్టు 29, (నిజం న్యూస్) అభివృద్ధి,సంక్షేమ%శ%,కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం.గోదావరిఖని పాతగా ఉన్న డివిజన్ 47,నూతన డివిజన్ 58 డివిజన్ లో.. ఒక కోటి 59 లక్షల ట్రాన్స్కో డ్యూటీ నిధులతో..(రమేష్ నగర్,ఎన్ టి ఆర్ నగర్,కాకతీయ నగర్, గణేష్ నగర్ లో )అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ చేయుటకు మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి, శంకుస్థాపన చేసిన,రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు.ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క,ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో.. అభివృద్ధి పనులుచేపట్టాము.300 కోట్ల రూ.తో.. రామగుండం నియోజకవర్గంలో సిసి రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజ్,త్రాగునీరు అభివృద్ధి పనులను చేయడం జరుగుతుంది.రామగుండంలో 1౦800 విద్యుత్ పవర్ ప్లాంట్ ను త్వరలో.. ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.లబ్ధిదారులకు 4,687 కొత్త తెల్ల రేషన్ కార్డు పంపిణీ చేయడం జరిగింది.కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ దాదాపు..ఏడు కోట్ల 50 లక్షలు ఇప్పటివరకు ఇవ్వడం జరిగింది.ప్రజా ప్రభుత్వంలో.. నిరుపేద కుటుంబాలకు అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్తున్నారు.ఈ నగరాన్ని అభివృద్ధి చేయాలి..అనే ఆలోచనతో ముందుకు వెళ్తున్న.ప్రతి నిరుపేద కుటుంబాలను,గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ పథకాలు,ప్రతి నిరుపేద కుటుంబానికి అ%శ%దే విధంగా..చేస్తున్న.ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు,వివిధ విభాగాల అధ్యక్షులు, సోషల్ మీడియా,డివిజన్ ప్రజలు,తదితరులు ఉన్నారు.

# హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో రాస్తారోకో



ఆలేరు ఆగస్టు 29 (నిజం చెపుతాం) ఆలేరు సిద్దిపేట రహదారిపై కొలనుపాక బిక్కేరు వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలోనే బ్రిడ్జి మంజూరైనప్పటికీ నేటి ప్రభుత్వం నిర్మాణ పనులు చేపట్టకపోవడం శోచనీయమైంది.వర్షాకాలంలో వాగు ఉధృతి పెరిగి ప్రజలు ప్రాణహానికి గురవుతున్నారు.ప్రతి సంవత్సరం కొలనుపాక గ్రామం జలదిగ్బంధనంలో చిక్కుకుని,అత్యవసర పనులకు కూడా వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాపాలన చెప్పుకుంటున్న ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే నిర్మాణం జరగకముందే పూర్తయిందని మీడియా చానళ్లలో ప్రసారం చేయడం సిగ్గుచేటని విమర్శించారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల వద్దకు వచ్చి మద్దతు పలికి,అధికారంలోకి రాగానే త్వరితగతిన పూర్తి చేస్తానని హామీలు ఇచ్చిన ఎమ్మెల్యే ఇప్పుడు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.గత రెండు రోజులుగా రాకపోకలు పూర్తిగా నిలిచిపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.అందువల్ల వెంటనే బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రారంభించాలని,అలాగే గ్రామ పరిసర ప్రాంతాలకు అవసరమైన కొత్త బ్రిడ్జిలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో గ్రామంలోకి అధికార ప్రతినిధులను అడుగుపెట్టనీయమని హెచ్చరించారు.ఈ రాస్తారోకోలో టీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్,గ్రామ మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి,సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ గ్రామ కార్యదర్శి గడ్డం నాగరాజు,బీజేపీ గ్రామ అధ్యక్షులు మాసాపేట రాజు,టీఆర్ఎస్ గ్రామ శాఖఅధ్యక్షులు జంగా స్వామి,మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య,ఆరే మల్లేశం,మామిడాల బాల మల్లేశం,మామిడాల భానుచందర్,పైసా రాందాస్,నీలా మురళి,తీరాల శంకర్,కోల క్రాంతి,మామిడాల ప్రవీణ్,ఏదునూరి భాస్కర్,సొంటెం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడా దినోత్సవం..



జడ్చర్ల ఆగస్టు 29, (నిజం చెపుతాం) జడ్చెర్ల మండలం కొడగల్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన 3 కే.ఎం పరుగును స్థానిక మండల విద్యాధికారిని మంజుల మేడం , స్థానిక సి.ఐ కమలాకర్ ,జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ , గ్రామ కాంగ్రెస్ లీడర్ గోదల సాయిరెడ్డి ఈ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ పాఠశాల పి ఈ టి అశోక్ , రవి,ఉపాధ్యాయ బృందం , గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనలో టీఎస్ జేయు ప్రథమం



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఆగస్టు 29: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ లు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (ఎస్ యూజేఐ)లో సభ్యత్వం తీసుకున్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎర్ర సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ ల ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు సంఘం లో చేరగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా సభ్యత్వం అందజేశారు. సభ్యత్వం తీసుకున్న వారిలో సీనియర్ జర్నలిస్ట్ తడక సుధాకర్ గౌడ్, క్యాతం మహేందర్, రాచర్ల సుధాకర్, సోడ కుమారస్వామి తదితరులు వున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల పక్షాన నిలిచేది టి.ఎస్.జే.యూ అని హక్కుల సాధనా కోసం జర్నలిస్ట్ లు సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శులు కడపక రవి, బొచ్చు భూపాల్, బొల్లెపెల్లి జగన్, ప్రచార కార్యదర్శి కారుకూరి సతీష్, మారపల్లి చంద్ర మౌళి, దేవేందర్, దితరులు పాల్గొన్నారు.

# వంతెన కోసం బీఆర్ఎస్ ధర్నా విడ్డూరం - ఆరె ప్రశాంత్



ఆలేరు, ఆగస్టు 29 (నిజం చెపుతాం) కొలనుపాక వాగు వద్ద బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన ధర్నా విడ్డూరంగా ఉందని మాజీ ఎంపీటీసీ ఆరె ప్రశాంత్ విమర్శించారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ పదేళ్ల గొంగిడి సునీత ఎమ్మెల్యేగా ఉన్నా హై లెవెల్ వంతెన నిర్మాణం పూర్తి చేయలేకపోయారు.ఒక కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలో వంతెన చేయలేదని విమర్శించడం సిగ్గుచేటని,స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గెలిచిన నెల రోజులకే మంత్రులను ఒప్పించి 34 కోట్ల రూపాయలు మంజూరు చేయించారు.బీఆర్ఎస్ చేసిన ధర్నా వారి పదేళ్ల పాలనలో చేసిన నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తుందని ఎద్దేవా చేశారు.ఆయన మరింతగా మాట్లాడుతూ ఆలేరు పట్టణంలో అండర్‌పాస్ పనులు గత ఎమ్మెల్యే గొంగిడి సునీత హయాంలోనే మొదలుపెట్టి పూర్తి చేయలేదు.కానీ ప్రస్తుత ఎమ్మెల్యే పట్టుబట్టి పనులు జరుగుతున్నాయి.ఇది ఆయన కృషికి నిదర్శనం,ప్రజలను తప్పుదారి పట్టించే రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ జహంగీర్,కర్రె అజయ్,మహేష్ గౌడ్,అఖిల్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లకుంట చెరువును పరిశీలించిన జడ్పి సీఈవో చైర్మన్



జడ్చర్ల ఆగస్టు 29 (నిజం చెపుతాం) శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో నల్ల గుంట చెరువును వెంకట్ రెడ్డి జడ్పీ సీఈవో, మరియు జి లక్ష్మారెడ్డి మున్సిపల్ కమిషనర్ కోనేటి పుష్పలత చైర్పర్సన్ లు, పరిశీలించడం జరిగినది వర్షాకాలం కావున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తగిన సలహాలు సూచనలు తెలియజేయడం జరిగినది నల్లకుంట చెరువును, డ్రైనేజ్ వ్యవస్థను ,శానిటేషన్ను, ఫ్రైడే డ్రై డే ప్రోగ్రాం పరిశీలించడంలి జరిగినది ఇట్టి కార్యక్రమంలో వినోద్ డి ఈ, విజయ భాస్కర్ రెడ్డి ఈ ఈ, , గాయత్రి మేడం ఏఈ, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు,కాలనీవాసులు పాల్గొనడం జరిగినది

# బీసీ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి రావాలి -ఎం.ఏ. ఇజాజ్



ఆలేరు, ఆగస్టు 29 (నిజం చెపుతాం) ఏ పార్టీలో ఉన్నా బీసీ రాజకీయ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఆలేరు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎం.ఏ.ఇజాజ్ పిలుపునిచ్చారు.శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ముందడుగు వేసిందనీ,దేశంలో ఎక్కడా లేనివిధంగా అసెంబ్లీలో బిల్లు ఆమోదించి రాష్ట్రపతి వద్దకు పంపిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానిదే అ ని చెప్పారు.బీజేపీ ఎంపీలు అసెంబ్లీలో మద్దతు ఇచ్చినా,కేంద్రంలో మాత్రం అడ్డు తగులుతున్నారని ఆరోపించారు.బీఆర్ఎస్ విషయానికి వస్తే కేసీఆర్,కేటీఆర్‌లకు బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాలని మాటలు తప్ప మనస్ఫూర్తి లేదనీ,రిజర్వేషన్ అమలయితే మరో 15 ఏళ్ల పాటు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని భయపడుతున్నారని విమర్శించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలయ్యేలా మనస్ఫూర్తిగా కోరుకునే ప్రతి బీసీ నాయకుడు,ఏ పార్టీకి చెందిన వారైనా,కాంగ్రెస్ పార్టీలోకి రావాలనీ,రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీలు ప్రతిపక్షాలకు గుణపాఠం చెప్పాలని ఏజాజ్ పిలుపునిచ్చారు.

# భూపాలపల్లి జిల్లా అటవీ ప్రాంతంలో అనుమానస్పద స్థితిలో యువతీ మృతి

**- కుళ్ళిపోయే స్థితిలో మృతదేహం**
**- దర్యాప్తులో కాటారం పోలీసులు**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఆగస్టు 29: భూపాలపల్లి జిల్లా, కాటారం మండలం, మేడిపల్లి గ్రామ సమీపంలో, కాటారం – భూపాలపల్లి జాతీయ రహదారి అటవీ ప్రాంతంలో యువతి కుళ్లిపోయిన మృతదేహం కలకలం, మృత దేహం పక్కన నిమ్మకాయ, కుంకుమ, ఆధార్ కార్డు ఉండడం స్థానికులు గమనించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఆధార్ కార్డు లోని వివరాల ప్రకారం చిట్యాల మండలం ఒడితల గ్రామానికి చెందిన కప్పల వర్షిణి(22) యువతిగా గుర్తించారు. ఈనెల 6 న చిట్యాల పీఎస్ లో మిస్సింగ్ కేసు నమోదు. అటవీ ప్రాంతంలో మృతదేహం వద్ద పసుపు, కుంకుమా, నిమ్మకాయల ఆనవాళ్లు చూసి, క్షుద్రపూజలు చేసి యువతిని బలిచ్చారా అనే అనుమానాలు రికెత్తేస్తున్నాయి. కాటారం పోలీసులు కేసు నమోదు చేసుకొని పూర్తి దర్యాప్తు చేపడుతామన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, హెచ్ ప్రవీణ్, ఆగస్టు, 29 (నిజం న్యూస్) శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలో కృష్ణవేణి పాఠశాలలో దిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా పాఠశాలలో వివిధ తెలుగు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా విద్యార్థులకు తెలుగు వ్యాసరచన పోటీలు, తెలుగు వ్యాకరణం, తెలుగు కవుల వేషధారణలతో ఉత్సాహపరిచారు ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పురం భూపాల్ రెడ్డి, డైరెక్టర్ ఆవుల శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ పురం ప్రీతి రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ రామమూర్తి తెలుగు పైన ఎంతో మక్కువ ఉండేదని ఇతని వలనే తెలుగుకు గ్రంధికా భాషను వ్యవహారిక భాషలో తీసుకువచ్చి రాయడం జరిగింది అందుకే ఇతనిని తెలుగు వ్యవహారిక ఉద్యమ కారుడు అని పిలిచేవారు తెలుగు భాష పై ఎంతో కృషి చేశారు ఇతని తెలుగు రచనలు, వ్యాసాలు, పద్యాలు, గేయ రచనలు ఎంతో సరళంగా ఉండి అందరికీ అర్థమయ్యే విధంగా ఉండేవి అందుకే ఆగస్టు 29 నా గొప్ప రచయిత జన్మదినం సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం జరుపుకుంటున్నాము. ఇంగ్లీష్ మీడియం అయిన మన పాఠశాలలో తెలుగు కు కూడా ప్రాధాన్యత ఇస్తూ తెలుగులో చక్కగా మాట్లాడడం పాటలు, పద్యాలు, తెలుగు నాటకాలు వేయించడం జరుగుతుంది. అందుకే అంటారు దేశభాషలందు తెలుగు లెస్స అని రచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయునిలు మరియు ఉపాధ్యాయుల బృందం మరియు విద్యార్థునీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతాం

**- ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు గడపగడపకు ఎంసిపిఐ (యు)**




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 29(నిజం న్యూస్)నర్సంపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతామని, ఇందుకోసం నర్సంపేట డివిజన్ పరిధిలో గడపగడపకు వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుంటామని ఎంసిపిఐ (యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ తెలిపారు. నర్సంపేట మండల కమిటీ సమావేశం భైరబోయిన నరసయ్య అధ్యక్షతన స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగింది. ప్రారంభంలో వామపక్ష నేతలు సురవరం సుధాకర్ రెడ్డి, ఎంసిపిఐ (యు) కేరళ నాయకుడు నారాయణన్ మృతి పట్ల మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రమేష్ మాట్లాడుతూ పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేస్తూ మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించడంతో పాటు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటానికి సిద్ధమవుతామని అన్నారు. రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ బడాబాబులకు ధారాదత్తం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, మతం పేరుతో దేశ పౌరుల మధ్య చిచ్చు పెడుతూ విదేశీ పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తోందని విమర్శించారు. ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలను ఏకం చేసి ఉద్యమాలకు సన్నద్ధం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాపురావు, వంగల రాగసుధ, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, కేశెట్టి సదానందం, కర్నే సాంబయ్య, గుర్రం రవి, గణిపాక బిందు, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి చేతుల మీదుగా గొల్లపల్లిలో 35 లక్షల సిసి రోడ్ పనులకు శంకుస్థాపన

**- గ్రామీణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం %-% ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**



జడ్చర్ల ఆగస్టు 29(నిజం చెపుతాం)జడ్చర్ల మండలంలోని గొల్లపల్లి గ్రామంలో 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబోయే సిసి రోడ్ల పనులకు నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం రోడ్లు, డ్రైనేజ్, తాగునీటి వంటి ప్రాథమిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు. గతంలో గొల్లపల్లి గ్రామానికి ఎప్పుడు నిధులు రాలేదని, ఇప్పుడే నేను 35 లక్షల నిధులు తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి జడ్చర్ల నియోజవర్గానికి 35 సబ్ స్టేషన్ లు మంజూరు అయితే, నేను ఎమ్మెల్యే అయినాక నియోజకవర్గానికి 22 సబ్ స్టేషన్ లు తీసుకురావడం జరిగిందని చెప్పారు. అంతేకాకుండా 150 కోట్లకు పైగా రోడ్ల కోసం నిధులు తీసుకొచ్చానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. విద్యావ్యవస్థ అభివృద్ధి చేయుట కోసం ట్రిబుల్ ఐటీ కళాశాల, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, నవోదయ విద్యాలయం ను మంజూరు చేయించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రైతులపై కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి వీడాలి

**- యూరియా వచ్చేది ఎప్పుడు రైతు కష్టం తీరేది ఎప్పుడు... దేశంలో ఏ రాష్ట్రంపై లేని వివక్షత తెలంగాణపై ఎందుకు...**

**- రైతు సంఘం జిల్లా అధ్యక్షుల గునిగంటి రాజన్న.. జిల్లా ఉపాధ్యక్షులు నల్లపు సుధాకర్..**




మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్,ఆగస్టు, 29 (నిజం న్యూస్) శుక్రవారం రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ రైతు పండించిన ఆహారం అందరికీ కావాలి. ఆ రైతు కష్టం మాత్రం ఎవరికీ పట్టదు. ఎండ వాన రాత్రి పగలు తేడా లేకుండా నష్టమని తెలిసిన భూమినే నమ్ముకుని బతుకుతున్న రైతు దేశ ఆహార భద్రతకు మూల స్తంభమైన కర్షకుల బ్రతుకు మారాలంటే ఏం చేయాలి కానీ నేరుగా రాష్ట్రంలో యూరియా లేక లబోదిబో అని అర్ధనాథాలు చేస్తున్న ప్రజల గురించి రైతన్నల గురించి సర్కారు చిన్నచూపు చూస్తు ఉన్న కేంద్ర ప్రభుత్వం వెంటనే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి యూరియా అందించాలి ....... ఈరోజు మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ దగ్గర రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో రైతులందరికీ యూరియా సప్లై చేయాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుల గునిగంటి రాజన్న.. జిల్లా ఉపాధ్యక్షులు నల్లపు సుధాకర్.. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజారావు.. జిల్లా కమిటీ సభ్యులు మడేటిపట్టి కోటయ్య భూక్యా లాలు. గుగులోతు వీరన్న .తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై హై కోర్ట్ లో స్టే.. ప్రమాదాలు జరగకుండా ఆదేశాలు జారీ..

**- అనుమతులకు మించి అక్రమ భవన నిర్మాణాలు.**

**- రెసిడెన్షియల్ భవనాలుగా అనుమతులు, కమర్షియల్ గా ప్రైవేట్ ఆసుపత్రికి అద్దెలకి..**

**- తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్పీకే సాగర్.**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఆగస్టు 29: భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్లో తాటిపల్లి రాజబాబు సత్యనారాయణ మరియు మరికొందరు 317/%జ 317/దీ% 317/8 గల సర్వే నెంబర్లలో అక్రమంగా అనుమతులకుమించి భవన నిర్మాణాలు చేపడుతున్నారని 18/07/2024 మరియు 11/07/2025 న భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ కి మరియు 12/08/2025 మరియు 28/08/2025 న భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కి రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది. సదరు నా ఫిర్యాదు పై నేటి వరకు జిల్లా కలెక్టర్ గాని మరియు మున్సిపాలిటీ కార్యాలయం మున్సిపల్ కమిషనర్ గాని ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు అని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్పీకే సాగర్ అన్నారు. ఈ భవన నిర్మాణము అత్యంత ప్రమాదకరమని, రెసిడెన్షియల్ భవనముగా అనుమతులు తీసుకొని, కమర్షియల్ గా నిర్మించి ఒక ప్రైవేట్ హాస్పిటల్ కి ఈ భవనాన్ని అద్దెకు ఇవ్వడం జరుగుతుందని, భూపాలపల్లి ప్రాంతము పూర్తిగా సింగరేణి ప్రాంతము. ఈ ప్రాంతంలో భూమి లోపల పూర్తిగా బొగ్గు తీసిన కారణంగా భూమి లోపల పట్టు కోల్పోయిందని మరియు భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ కి కూసంత దూరంలో ఓపెన్ కాస్ట్ బావి ఉన్న కారణంగా బావిలో పేలుడు సంభవాలు జరిగినప్పుడల్లా భూపాలపల్లి ప్రాంతమంతా వణుకుతూ, పగుళ్లు తేలుతున్న సందర్భంగా మరియు ఇక్కడ ఎక్కువ ఫ్లోర్లతో భవనాలు నిర్మించబడితే భూమి కృంగిపోయి, భవనాలు కూలే అవకాశముంది అని భావించి ఈ ఫిర్యాదు పై జిల్లా కలెక్టర్ గాని మరియు మున్సిపాలిటీ కార్యాలయం స్పందించినందున నేను గౌరవ తెలంగాణ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించాను. తక్షణమే రాష్ట్ర హైకోర్టు తెలంగాణ నా పిటీషన్ లపై విచారణ జరిపించి, సంబంధించిన భవనాన్ని తక్షణమే సీజ్ చేయాలని భవన నిర్మాణాల ఓనర్లపై శాఖ పరమైన చర్యలకు సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ మరియు భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ తక్షణమే హైకోర్టు ఆఫ్ తెలంగాణ ఆదేశాలను పరిగణంలోకి తీసుకొని సంబంధిత భవనంపై తగు చర్యలు తీసుకొని సీజ్ చేయగలరని భూపాలపల్లి ప్రజల తరఫున మరియు నా తరఫున నా యొక్క మనవి అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు కి భూపాలపల్లి ప్రజల తరఫున మరియు నా తరఫున ఇక్కడ ప్రాణ నష్టం కాకుండా ఆదేశాలు జారీ చేసినందుకుగాను భూపాలపల్లి ప్రజల మేలుకై హైకోర్టును ఆశ్రయించిన నాకు రెట్టింపు ఉత్సాహాన్ని ఇచ్చే ఆదేశాలు ఇవ్వబడినందున, తమరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని ఎస్పీకే సాగర్ అన్నారు.

# జీపీ వర్కర్లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**- మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి**

**- సీఐటీయూ ఆధ్వర్యంలో జీపీ కార్మికుల ధర్నా, డి ఎల్ పి ఓ కు వినతి**

**- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్**



మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, ఆగష్టు, 29(నిజం న్యూస్)అనునిత్యం గ్రామాల్లో అనేక రకాల పారిశుద్ధ్య పనులు చేస్తూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్న గ్రామ పంచాయితీ వర్కర్లకు వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్మికులు జిల్లా కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించి డి ఎల్ పి ఓ కనకదుర్గకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్ విధానం వలన కరెంటు సరఫరా, ట్రాక్టర్ డ్రైవింగ్ లాంటి నైపుణ్యం లేని పనులు చేయించడంతో కార్మికుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రీన్ చానెల్ ద్వారా వేతనాలు అందజేయాలని కోరారు. పంచాయితీ కార్మికులకు కనీస వేతనాలు 26వేలు అమలు చేయాలని, కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని, ఆన్ లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేయాలని కోరారు. ప్రతి సంవత్సరం రెండు జతల దుస్తులు ప్రతి నెల సబ్బులు, కొబ్బరి నూనె, చెప్పులతో పాటు పనిముట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లెని యెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న, గ్రామ పంచాయితీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యం.డి.మొయినుద్దీన్, బండ్ల అప్పిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్మారపు సుధాకర్ జిల్లా నాయకులు బొల్లం ఎల్లయ్య, ఉపేంద్రాచారీ, లచ్చయ్య, నవీన్, శేఖర్, రాధ, రమేష్, రామకోటి, చాంద్ పాషా, లచ్చిరాం, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ టి పి సి,టౌన్ షిప్ లో..స్క్రాప్ దొంగతనం

రామగుండం ఆగస్టు 29, (నిజం న్యూస్) తేదీ:28.08.2025న,ఎన్ టి పి సి టౌన్షిప్ నుండి,ట్రాక్టర్ల ద్వారా.. తీసుకెళ్లే స్క్రాప్ మెటీరియల్ల తరలింపు గురించి,సిఐఎస్ఎఫ్ విజిలెన్స్‌కు విశ్వసనీయ వర్గాల నుండి సమాచారం అందిందిదీని ప్రకారం,ఎన్ టి పి సి టౌన్షిప్ ప్రధాన ద్వారం సమీపంలో..03 సి ఐ డబ్ల్యు సిబ్బందితో..దాడి చేయడానికి ప్రణాళిక చేయబడింది.ఎన్ టి పి సి టౌన్షిప్‌లో భవన నిర్మాణానికి ఉపయోగించే ఇనుము ను అన్‌లోడ్ చేయడానికి,ఎన్ ఎస్ వై ఆర్ ఎస్ టి పి ఎస్ ప్లాంట్ నుండి వచ్చిన నంబర్ ఏ పి డబ్ల్యు 2445/ ఏటి వి 3790 కలిగిన,ఒక ట్రాక్టర్ వాహనం మరియు నంబర్ ఏ.పి15 ఏవై 7800 కలిగిన ఒక హైడ్రా వాహనం,ట్రాక్టర్ ట్రాలీ కింద మరియు హైడ్రా వాహనం లోపల సుమారు 170 కిలోల ఇనుప స్క్రాప్ మెటీరియల్‌లను దాచిపెట్టినట్లు కనుగొనబడింది. దొంగతనం చేసి,ఎన్ టి పి సి టౌన్షిప్ ప్రధాన ద్వారం పక్కన ఉన్న స్క్రాప్ షాపులో..విక్రయించాలనే ఉద్దేశ్యంతో ఈ మెటీరియల్‌లను అన్‌లోడింగ్ సైట్ నుండి రవాణా చేస్తున్నారు.ఆ ట్రాక్టర్ మరియు హైడ్రా స్క్రాప్ దుకాణంలోకి అన్‌లోడ్ చేయడానికి చేరుకున్నప్పుడు,పొదల దగ్గర దాక్కున్న సి ఐ డబ్ల్యుసిబ్బంది దొంగిలించబడిన సామాగ్రితో పాటు,వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇంకా,విచారణలో,మిస్టర్ ఎ.సతీష్(పాస్ నం.59732),ట్రాక్టర్ డ్రైవర్,ఎలిని ఇంజనీరింగ్ వర్క్స్,మిస్టర్ గుడ్డు కుమార్ సింగ్ (పాస్ నం. 858206),హైడ్రా డ్రైవర్ మరియు మిస్టర్ కబీర్ అన్సారీ (పాస్ నం.913318) క్రేన్ ఆపరేటర్,న్యూ టెక్ ఇంజనీరింగ్‌కు చెందిన వారు సంయుక్తంగా దొంగతనం చేయాలనే ఉద్దేశ్యంతో..ఎన్ టి పి సి టౌన్షిప్ నుండి,స్క్రాప్ వస్తువులను లోడ్ చేశారని వెల్లడైంది. పైన పేర్కొన్న ముగ్గురు వ్యక్తులు,రెండు వాహనాలు మరియు స్వాధీనం చేసుకున్న సామాగ్రిని,తదుపరి అవసరమైన చర్య కోసం ఎన్ టి పి సి నిర్వహణకు అప్పగించారు.




# ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి...

**- నేరాల నియంత్రణకై వీధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి: మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి**

మహబూబాబాద్, క్రైమ్ రిపోర్టర్,ఆగస్టు,29 (నిజం న్యూస్)వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ డీఎస్పీ శ్రీ తిరుపతి రావు సూచనల ప్రకారం మహబూబాబాద్ టౌన్ పరిధిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల సూచనలు పాటించాలని, గణేష్ మండపాల పూర్తి వివరాలను పోలీస్ శాఖ వెబ్‌సైట్ (%ట్ట్రజూం://జూశీశ్రీఱషవ-జూశీత్శీఖశ్రీ.ంజూశీశ్రీఱషవ.ప్రశీజ.ఱఅ/ఱఅనవఞ.ట్ఠఎ%) నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, సంబంధిత స్టేషన్ ద్వారా అనుమతులు తీసుకోవాలని తెలిపారు. మండపాల ఏర్పాటు ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగించకుండా ఉండాలని, విద్యుత్ కనెక్షన్లు అధికార అనుమతులతోనే తీసుకోవాలి. షార్ట్ సర్క్యూట్ సమస్యలు రాకుండా నాణ్యమైన వైరును వాడాలని, అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, వృద్ధులు, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా తక్కువ శబ్ద కాలుష్యంతో స్పీకర్లు వాడాలని, సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. మద్యం సేవించడం, పేకాట, లక్కీ డ్రాలు, అసభ్యకర నృత్యాలు, ఇతర మతాలను కించపరిచే ప్రసంగాలు, పాటలు, మండపాల్లో మరియు ఊరేగింపులో డీజే వాడకం పూర్తిగా నిషేధమని తెలియపరచినారు. మండపాలలో 24 గంటలు వాలంటీర్లు అందుబాటులో ఉండాలని, విలువైన వస్తువులను మండపాల్లో ఉంచకుండా చూడాలని ఏవైనా అనుమానాస్పద వస్తువులు కానీ వ్యక్తులు కానీ కనిపించిన వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియపరచినారు. పోలీసుల తనిఖీల కోసం పాయింట్ పుస్తకం తప్పనిసరిగా ఉంచుకోవాలని, ప్రతీరోజు అధికారులు పరిశీలించి అందులో సంతకం చేస్తారని తెలిపారు, మరియు కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని నేరాల నియంత్రణకై పోలీసువారికి సహకరించాలని కోరినారు, నిర్వాహకులు భక్తి శ్రద్ధలతో పాటు నిబంధనలు పాటించి గణేష్ నవరాత్రులను శాంతియుతంగా, విజయవంతంగా జరుపుకోవాలని ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలియపరచినారు.



# రాహుల్ గాంధీకి ఉత్తరాలు రాసిన ఉద్యమకారులు

వలిగొండ ఆగస్టు 29 (నిజం చెపుతాం) కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు, కాంగ్రెస్ పార్లమెంటరీ నాయకుడు రాహుల్ గాంధీకి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ శుక్రవారం ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయనకు ఉత్తరాలు పంపారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎస్ కే చాంద్ పాషా, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి మాట్లాడుతూ ఉద్యమకారులను గుర్తించడానికి ప్రత్యేక కమిటీ వేసి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కళాకారుల జిల్లా అధ్యక్షులు మల్లం వెంకటేశం, చిలుగూరి సత్తిరెడ్డి, బత్తిని రవీందర్, కన్నెకంటి



శ్రీనివాసచారి, కొండూరు సత్తయ్య, ఎల్లంకి మహేష్, బొడిగే సుదర్శన్, ఎదురుగట్ల యాదగిరి, ఎదురుగట్ల పెద్ద యాదగిరి, లక్ష్మయ్య, సందయ్య, ఐటిపాముల పుష్ప, బురాని మున్నికౌర్, దండ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్లలో అభ్యంతరాలు పరిశీలన

తుర్కపల్లి, ఆగస్టు 29(నిజం చెపుతాం) : గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 లో భాగంగా తుర్కపల్లి మండలం కు చెందిన ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్లలో అభ్యంతరాలు పరిశీలించే విషయమై అన్ని రాజకీయ పార్టీల మండల స్థాయి ప్రతినిధులతో నేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లెంకల గీతారెడ్డి తెలిపారు. ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.




# మేలు రకం పశుగ్రాసాలతో అధిక పాల ఉత్పత్తి

రాజపేట,ఆగష్టు29(నిజంచెపుతాం) మేలు రకమైన పశు గ్రాసాలతోనే రైతులు అధిక పాల ఉత్పత్తి సాధించవచ్చని మండలం పశు వైద్యాధికారి డాక్టర్ చంద్రారెడ్డి తెలిపారు.శుక్రవారం రాజపేట మదర్ డైరీ మిల్క్ సొసైటీ భవనంలో ఫీడ్ బజార్ మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించరు. ఈ సందర్బంగా డాక్టర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ.. పాడిపశువులు పోషించే రైతులు విరివిగా పశు గ్రాసాలు సాగు చేసుకోవాలని,అదేవిధంగా పప్పు జాతి పశు గ్రాసాలు సాగు చేయడం వలన పాడి పశువులలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి పాల తో పాటు వెన్న శాతం పెరుగుతుందన్నరు.పప్పు జాతి పశుగ్రాసాలు అయిన దశరథ గడ్డి స్టైల్లో లేసర్న్,మునగ,స్వీట్ పొటాటో వంటి పప్పు జాతి పశుగ్రాసాలు పెంచుకోవాలని,పశువులకు రెండు బై మూడు వంతు గడ్డి జాతి పశుగ్రాసాలను మరియు ఒకటి బై మూడో వంతు పప్పు జాతి పశుగ్రాసాలను పశువులకు అందించాలని,ఇలా చేయడం వలన దాన ఖర్చు తగ్గి పాడి




పరిశ్రమ అభివృద్ధి చెందుతుందన్నరు.ఈ కార్యక్రమం లో మదర్ డైరీ మేనేజర్ శేఖర్,మిల్క్ సొసైటీ చైర్మన్ భాస్కర్,ఉపేందర్,సట్టు తిరుమలేష్,జశ్వంత్,వేణు, మదర్ డైరీ వెటర్నరీ అసిస్టెంట్ కాకల్ల ఉదయ్,పశు వైద్య సిబ్బంది శ్రీకాంత్, సూపర్ వైజర్ రాములు, పాడి రైతులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో రాష్ట్రంలోనే వనపర్తి నెంబర్ వన్

**- వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 29 (నిజం చెపుతాం)సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో రాష్ట్రంలోని 31 జిల్లాల్లో వనపర్తి జిల్లానే టాప్లో ఉందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు.శుక్రవారం పెబ్బేరు, శ్రీరంగాపూర్ ఉమ్మడి మండలంలోని 57 మందికి రూ. 57,06,612విలువైన కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు, 38 మందికి రూ.9,81,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పెబ్బేరు ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంపీ మల్లరవి, మంత్రుల సహకారంతో వనపర్తి జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.పెబ్బేరు, శ్రీరంగాపూర్ ఉమ్మడి మండలానికి మొత్తం 800 ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు.నియోజకవర్గానికి మొత్తం 3500 ఇండ్లను తెప్పిచ్చి ఇచ్చే బాధ్యత ప్రజలందరికి పెద్దపాలేరుగా ఉన్న మీ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తీసుకంటాడని హామీ ఇచ్చారు.ప్రతి ఒక్కరు బాధ్యతగా ఇళ్లను నిర్మించుకుంటే వారికి తన స్వంత ఖర్చులతో పట్టుబట్టలు



తెచ్చి గృహప్రవేశం చేయించే బాధ్యత తనదేనని చెప్పారు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో పెబ్బేరు మండలంలోని రంగాపూర్ నుంచి అయ్యవారిపల్లి వరకు డబల్ రోడ్డు మంజూరైందని, గత ప్రభుత్వం చేయలేని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని చెప్పారు.దేశచరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా 26 లక్షల మంది రైతులకు రూ.21000 లక్షల మేర రైతు రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని చెప్పారు.రానున్న మరో 15 ఏళ్లు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని ఎమ్మెల్యే చెప్పారు.

# ఘనంగా జాతీయ క్రీడల దినోత్సవం వేడుకలు

కాకినాడ, ఆగస్టు 29 (నిజం ప్రతినిధి):జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్ కాకినాడలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, జిల్లా హాకీ సంఘం, కోకనాడ కోస్టల్ స్పోర్ట్స్ క్లబ్, ధ్యాన్చంద్ స్పోర్ట్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ధ్యాన్ చంద్ విగ్రహానికి పూలమాలలు వేసి జాతీయ క్రీడా దినోత్సవం గురించి క్రీడాకారులకు అందరూ గర్వించేలా ధ్యాన్ చంద్ గొప్పతనాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ శ్రీనివాస్, రాష్ట్ర హాకీ



సంఘం సంయుక్త కార్యదర్శి వీ రవిరాజ్, రగ్బీ జిల్లా సంఘం ప్రెసిడెంట్ దొర,గ్రాండ్ వాటర్ డిప్యూటీ డైరెక్టర్ రాధాకృష్ణ,జిల్లా ఆడిట్ ఆఫీసర్ సత్యనారాయణ కాకినాడ రూరల్ ఎంఈఓ టీవీఎస్ రంగారావు ఇన్చార్జి డీఎస్డీవో సతీష్ కోచ్ లు సురేష్ ,నాయుడు తేజ ,సమీర్ క్లబ్ ప్రెసిడెంట్ బాబ్జీ, క్రీడాకారులు క్రీడాకారిణి లు పాల్గొన్నారు అనంతరం ధ్యానుచంద్ విగ్రహం నుండి నాగమల్లి తోట జంక్షన్ వరకు క్రీడాకారులతో ర్యాలీ నిర్వహించారు.

# బలభద్రపురం గ్రామంలో కవల దూడల జననం

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి ఆగస్టు 29 తూర్పుగోదావరి జిల్లా,బిక్కవోలు మండలం,బలభద్రపురం గ్రామంలో అరుదైన సంఘటన చోటు చేసుకుంది. రైతు గొలుగూరి ఆదిరెడ్డి కుమారుడు వెంకటరెడ్డికి చెందిన దొడ్ల సావిడిలో ఆవు కవల దూడలకు జన్మనిచ్చింది.గ్రామస్థులుఈసంఘటననుఆశ్చర్యంగాచూస్తూ,శుభసూచకంగాభావిస్తున్నారు.ఆవు,కవలదూడలు సురక్షితంగా ఉన్నాయని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ అరుదైన దృశ్యాన్ని చూడడానికి గ్రామ ప్రజలు పెద్దఎత్తున వచ్చి ఆసక్తిగా చూస్తున్నారు.



# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం- జాతీయ క్రీడా దినోత్సవం

ఏటూరునాగారం ఆగస్టు 29(నిజం న్యూస్) స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారంలో తెలుగు భాష దినోత్సవం (గిడుగు రామ్మూర్తి జయంతి) మరియు ధ్యాన్ చంద్ జయంతి (జాతీయ క్రీడా దినోత్సవం) కార్యక్రమం పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్, బి. రేణుక అధ్యక్షతన పూలమాల ఆవిష్కరణ అనంతరం వారు మాట్లాడుతూ వ్యవహారిక భాష కోసం కృషిచేసిన గిడుగు రామ్మూర్తి గారు చిరస్మరణీయులు అని ఆమె కొనియాడారు. జాతీయ క్రీడా దినోత్సవం హాకీ క్రీడలో వారి ప్రావీణ్యం వారు చేసిన కృషిని వివరించారు. ఇట్టి కార్యక్రమంలో తెలుగు విభాగం అధిపతి సంపత్ గారు మాట్లాడుతూ తెలుగు భాష పూర్వం గ్రాంధికంగా ఉండేదని అలాంటిది కేవలం పండితులకే అర్థమయ్యేదని గిడుగు గ్రాంధికం కాకుండా వ్యవహారికం ఉండాలని వ్యవహారిక భాష కోసం అవిరామ కృషి చేశారన్నారు. అనంతరం క్రీడా విభాగం ఇంచార్జ్ డాక్టర్, డి . నవీన్ మాట్లాడుతూ ధ్యాన్ చంద్ ఒలంపిక్ పథకాలు అందించిన ఘనుడని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో



అధ్యాపక బృందం ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ ,సిహెచ్. వెంకటయ్య,జ్యోతి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్, కనీస్ ఫాతిమా, జీవవేణి, రమేష్, రాజశేఖర్, శ్రీధర్, భావన, భాస్కర్, భారతి, శ్రీకాంత్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మాతృభాషను ప్రేమించాలి



కాకినాడ, ఆగస్టు 29 (నిజం ప్రతినిధి): మాతృభాషను ప్రేమించాలని దీనికి తెలుగు వారంతా ఉద్యుక్తులు కావాలని విశ్రాంతి ఉపాధ్యాయులు కాకరపల్లి దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగును వ్యవహార భాషగా చేయడానికి కృషిచేసిన గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు. మాతృభాషపై మోజు సన్నగిల్లి ఆంగ్ల భాష పై వ్యామోహం పెరిగింది అని అన్నారు. ఇదే విధానం కొనసాగితే భవిష్యత్తులో తెలుగు భాష అంతర్ధానమయ్యే ప్రమాదం ఉందన్నారు. జనుల మాట పుట్టిన స్వరూప లావణ్యం అనన్య సామాన్యమైందన్నారు. జీవన నాడితో పుట్టిన తల్లి భాష జనుల భాష అని దుర్గాప్రసాద్ తెలిపారు. ఆర్మీ విశ్రాంతి ఉద్యోగి ఎస్.నగేష్ మాట్లాడుతూ మాతృభాషకు సముచిత గౌరవ స్థానం లభించాలని అన్నారు.అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో కాకరపల్లి దుర్గాప్రసాద్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ నాయుడు, ఎస్. నగేష్ , బుద్ధ రాజు సత్యనారాయణ రాజు, కుమార్ యాదవ్, ఎం. హరిబాబు, కిరణ్ కుమార్, ఎం.రామారావు, ఎస్. రామకృష్ణ, సిహెచ్ వి ఎల్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

**- ఆరోగ్యవంతమైన జీవనానికి క్రీడలు అవసరం**

**కాకినాడ, ఆగస్టు 29 (నిజం ప్రతినిధి):**

మన శరీరం ఆరోగ్యవంతంగా, మానసిక%శీ%గా, ఉల్లాసంగా ఎదగడానికి క్రీడలు తప్పనిసరి అని ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత హాకీ మంత్రికుడిగా పేరొందిన ధ్యాన చంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ప్రాథమిక స్థాయి నుంచి వ్యాయామ విద్యను భాగస్వామ్యం చేసినప్పుడు తప్పక క్రీడల్లో రాణిస్తారన్నారు. క్రీడలకు దూరంగా ఉండటం వలన నేటి యువతలో కూడా గుండె జబ్బులు, అధిక రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక రోగాలకు గురవుతారని అన్నారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక శారీరక వ్యాయామం చేయాలని డాక్టర్ అడ్డాల తెలిపారు. పి ఈ టి ఎం. హరిబాబు మాట్లాడుతూ గ్రామస్థాయిలో చక్కని క్రీడాకారులు ఉన్నారని వారిని ప్రభుత్వం ప్రోత్సహించాలని అన్నారు. తొలుతగా ధ్యానచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో క్రీడాకారులు జె. జగదీష్ ,టీ. ప్రియలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో , ఎస్. నగేష్, ప్రసాద్ నాయుడు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, కుమార్ యాదవ్, సి హెచ్ వి ఎల్ కుమారి, ఎన్ .రామారావు, ఎస్. రామకృష్ణ, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# రాజ్యసభ సభ్యులు సానా చొరవ తో మ్రోగిన సైరన్

కాకినాడ, ఆగస్టు 29 (నిజం ప్రతినిధి): కాకినాడ నగరంలో గత కొన్ని నెలలుగా నిలిచిపోయిన వాటర్ వర్క్స్ ఆవరణలో ప్రతిరోజు మూడుసార్లు మ్రోగే సైరన్, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు చొరవతో మళ్లీ ప్రారంభమైంది. నగర ప్రజలు ఈ సమస్యను రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన వెంటనే నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ కి సూచనలు చేశారు. ఫలితంగా శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి సైరన్ మ్రోగడం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ పాల్గొనగా అధికారులు స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా తలాటం హరీష్ మాట్లాడుతూ సానా సతీష్ బాబు చొరవతో నగర ప్రజలకు మళ్లీ ఈ సౌకర్యం



అందుబాటులోకి వచ్చింది అన్నారు. నగర ప్రజల తరఫున రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు గారికి కృతజ్ఞతలు తెలిపారు.

# సమస్యను పరిష్కరించలేక పోతున్న అధికారులు

**- అడ్డ గోలుగా వాహనాల పార్కింగ్**

**- అవస్థలు పడుతున్న ప్రజలు**

మచిలీపట్నం, ఆగస్టు 29, నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో నానాటికి ట్రాఫిక్ సమస్య పెరిగి పోతోంది.అసలే చాలా ఇరుకైన రోడ్లు,దానికి తోడు ఇష్టారాజ్యంగా వాహనాల పార్కింగ్.దీనితో పట్టణ ప్రజలు అవస్థలు పడుతున్నారు.పోలీస్ శాఖ, కార్పొరేషన్ అధికారులు సరైన చర్యలు చేపట్టక పోవటంతో సమస్య మరింత జటిలంగా మారింది.ముఖ్యంగా ప్రధాన రహదారులపై భారీ వాహనాల పార్కింగ్ పెద్ద తల నొప్పిగా మారింది.వాణిజ్య అవసరాల కోసం వచ్చే లారీలు,ట్రాక్టర్ ల కారణంగా ప్రతి రోజు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి.అడిగే వారు లేకపోవటం,సరైన చర్యలు చేపట్టక పోవటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.పగలు,రాత్రి,మధ్యాహ్నం అన్న తేడా లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు సరుకుల తో కూడిన భారీ




వాహనాలు రావటం,సరుకులు దించటం జరుగుతోంది.అది ఎంతసేపు అనేది చెప్పలేము.గంట నుండి,రెండు,మూడు గంటల వరకు కూడా పట్ట వచ్చు.అప్పటివరకు కూడా ట్రాఫిక్ కు ఇబ్బందులు తప్పటం లేదనీ ప్రజలు వాపోతున్నారు.పట్టణంలో ప్రధాన కూడలిగా ఉన్న కోనేరు సెంటర్ చుట్టూ కూడా పెద్ద సంఖ్యలో వ్యాపార సముదాయాలు వున్నాయి.దీని కారణంగా ప్రతిరోజూ కూడా వ్యాపార నిమిత్తం సరుకులతో కూడిన లారీలు,ఇతర వాహనాలు రాక పోకలు సాగిస్తుంటాయి.వీటికి ఒక సమయా పాలన అంటూ లేకపోవటంతో పెద్ద సమస్యగా మారిపోతోంది.దీనిని నియంత్రించాల్సిన పోలీస్ శాఖ అధికారులు గానీ,నగర పాలక సంస్థ అధికారులు గానీ స్పందించటం లేదని ప్రజలు మండి పడుతున్నారు.ఎన్ని రోజులు ఈ ట్రాఫిక్ ఇబ్బందులు అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# జలదిగ్బంధంలో రైతు కప్పర రాజిరెడ్డి మరణం

**- పశువులను కాపాడే ప్రయత్నంలో కాలువలో గల్లంతు**
**- రిస్క్యూటీమ్ ఆపరేషన్ లో బాడీని బయటకు తీసిన అధికారులు రిస్క్యూటీమ్**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 29 (నిజం చెపుతాం) మూడురోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వానలతో కాలువలు చెరువులు నిండి ఏరులఐ ని%శ్%డుగా పారుతున్నవేళ జనగామ గ్రామ శివారు ప్రాంతములో పశువులపాకలో రోజులాగే పశువులను కట్టేసిన రైతు కత్తెర రాజిరెడ్డి అతివర్షము కారణంగా సాయంత్రం వేల కాలువ ఎక్కువైతే పశువులు కొట్టుకు పోతాయిని పశువుల పాకలోకి వెళ్లి కట్లు విడవాలనే ప్రయత్నం తో పశువులు కొట్టుకు పోవడం చేత ఒడ్డునా బట్టలు విడిచి కాలువలో దిగి కొట్టుకు పోతున్న పశువులను ప్రాణాలకు తెగించి పశువులను పట్టుకునే ప్రయత్నం లో కాలువలో మిశ్రవడం జరిగింది ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గ్రామ ప్రజలు అనేక రకాల ప్రయత్నాలు చేసి రాత్రి తొమ్మిది అవ్వడంతో దిక్కుతోచని పరిస్థితిలో రెస్క్యూ టీం ను పిలువగా వారు మూడు రౌండ్లు బోట్లో తిరిగేసి చివరి నిమిషంలో వాడిని బయటకు తీసి కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టంకి పంపించడం జరిగింది

# అధికారుల దృష్టికి తీసుకెళ్తా

తలమడుగు ఆగస్టు 29( నిజం చెపుతం ప్రతినిధి): ఇటీవల కురిసిన తలమడుగు మండలంలోని దేవపూర్ బరంపూర్ గ్రామాల మధ్యన భారీ వర్షాల కారణం గా రోడ్డు కల్వర్టు పూర్తిగా తెగిపోయి రవాణా వ్యవస్థ స్తంభించింది ఈ విషయాము తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ గణేష్ రెడ్డి శుక్రవారం పరిశీలించి త్వరలోనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పనులు మరమ్మత్తులు చేయిస్తామని తెలిపారు తెలిపారు వీరి వెంట బాబన్న మాజీ సర్పంచ్ తిరుపతి మైనారిటీ నాయకులు సిలార్ షబ్బీర్ పటేల్ వెంకన్న యాదవ్ లచ్చన్న యూత్ కాంగ్రెస్ నాయకులు అరవింద్ బుచ్చిబాబు తదితరులు ఉన్నారు



# ఎమ్మెల్యే కసిరెడ్డికి ఇర్విన్ అయ్యప్ప భక్తుల వినతి

మాడ్గుల ఆగస్టు 29 (నిజం చెపుతాం) మండల పరిధిలోని ఇర్విన్ గ్రామానికి చెందిన అయ్యప్ప భక్తులు అయ్యప్ప గుడి నిర్మాణానికి స్థలం కేటాయించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశామని ఎరుకలి శివకుమార్ గౌడ్ చెప్పారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డితో మాట్లాడి గుడి నిర్మాణానికి స్థలం కేటాయించే విధంగా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాలకూర్ల శ్రీనివాస్ గౌడ్, గుండె వెంకటయ్య గౌడ్, ప్యాక్స్ డైరెక్టర్ కొప్పుల జగన్ గౌడ్, కాసోజు శ్రీశైలం చారి, ఈసం తుప్పలయ్య గౌడ్, అంతిరెడ్డి రాజు రెడ్డి, పగడాల వెంకటేష్ పగడాల సత్యనారాయణ, జవాజి శంకర్, పగడాల శ్రీశైలం,మామిడి వెంకటయ్య, పందుల శంకర్ వీరితోపాటు అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి..







**- మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు**
**- ఎయిడ్ సంస్థ మండల కమిటీ ఆర్గనైజర్ నాగుల జ్యోతి, అంగన్వాడీ కార్యకర్తలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మణుగూరు, ఆగస్టు 29 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంబాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని మున్సిపల్ కమిషనర్ పేర్కొన్నారు. మణుగూరులోని సుందరయ్య నగర్ లోని నాగుల జ్యోతి ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, "బాల కార్మిక వ్యవస్థ ఒక సాంఘిక దురాచారం. దీని వల్ల పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది" అని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బడికి వెళ్లని పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించి, బాల కార్మికులు లేని మండలంగా మణుగూరును తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ మండల కమిటీ ఆర్గనైజర్ నాగుల జ్యోతి,, మున్సిపల్ కమిషనర్ అంగన్వాడి కార్యకర్తలు మరియుఅధికారులు పాల్గొన్నారు బాలల హక్కులపై చట్టాలు, మధ్యాహ్న భోజన పథక నిర్వహణ, బాలల అక్రమ రవాణా నిషేధం వంటి అంశాలపై మున్సిపల్ కమిషనర్ అవగాహన కల్పించారు. కార్యక్రమం ద్వారా పిల్లల తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధికారులు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ముత్యాలమ్మ నగర్ లోని ఐసిడిఎస్ సెక్టార్లో మీటింగ్ అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రావు మాధవి హరి అంగన్వాడి కార్యకర్తలు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# భైంసా సబ్ డివిజన్ లోని పలు ప్రాంతాల్లో ముమ్మర సహాయక చర్యలు చేపడుతున్న నిర్మల్ పోలీసులు

**- నీటి నిల్వలో చిక్కుకున్న ప్రజలను వేగంగా స్పందించి రక్షణ కల్పిస్తున్న పోలీసులు**
**- 24 గంటలు పోలీసు అధికారులు సిబ్బంది, ప్రజల భద్రత కొరకు క్షేత్రస్థాయిలో పని చేయాలి జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 29 (నిజం చెపుతాం భారీ వర్షాల కారణంగా భైంసా సబ్ డివిజన్ ప్రాంతాలైన బాసర, తానూర్, భైంసా గ్రామీణ ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలు నీటిలో మునిగిపోయాయి.ఎక్కడెక్కడ అయితే వర్షపు నీరు రోడ్ల మీదకు వచ్చిందో అక్కడ అంతా పోలీసులు ముమ్మర సహాయక చర్యలు చేపడుతున్నారు.ముఖ్యంగా బాసర లోని పలు ప్రాంతాల్లో వర్షపు నీటిలో చిక్కుకున్న వృద్ధులు, మహిళలు, చిన్నారులను సురక్షిత ప్రదేశాలకు తరలించి వారి ప్రాణాలను రక్షించారు. రోడ్లపై నిలిచిన నీటిలో వాహనదారులు సురక్షితంగా వెళ్లేలా మార్గనిర్దేశం చేశారు. అంతేకాక బాసర గోదావరి నది ఘాట్ల వద్ద వరద ప్రవాహం పెరుగుతున్న దృష్ట్యా పోలీసులు నిరంతర గస్తీ నిర్వహిస్తున్నారు.ఘాట్ వద్దకు వచ్చే ప్రజలను అప్రమత్తం చేస్తూ,భద్రత కోసం అవసరమైన సూచనలు అందిస్తున్నారు.వాహనదారులు పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో నిర్మల్ పోలీసులు తక్షణమే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు.అదే సమయంలో ట్రాఫిక్ స్తంభించకుండా అవసరమైన చోట ట్రాఫిక్ డైవర్షన్లు చేస్తున్నారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు పోలీసులు 24 గంటలు క్షేత్రస్థాయిలో ప్రజలతోనే ఉంటూ,ప్రజల భద్రతే లక్ష్యంగా సహాయక చర్యలు చేపడుతున్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో నష్టపోయిన ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**- టిఆర్ఎస్ ( డి) వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ**




భద్రాచలం ఆగస్టు 29(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆస్తి నష్టం,ప్రాణనష్టం జరిగిన కుటుంబాలను తక్షణమే ఆదుకోవాలని టిఆర్ఎస్ ( డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.వర్షం విలయతాండవం చేసి కామారెడ్డి ప్రాంతాన్ని కుదేలు చేసిందని అదేవిధంగా ఖమ్మం భద్రాచలం, అదిలాబాద్, రంగారెడ్డి, నిజాంబాద్, కరీంనగర్, మెదక్ తదితర జిల్లాల లో రైతు యొక్క పంటలు నాశనం అయిపోయినవని, అదేవిధంగా విపరీతమైన ఆస్తి నష్టం జరిగినదని తక్షణమే వారికి ప్రభుత్వం తరఫున ప్యాకేజీ ప్రకటించాలని, నిత్యవసర వస్తువులు, మెడిసిన్, బియ్యం, వసతి, తాగునీరు తదితర సౌకర్యాలను అందజేయాలని నరాల సత్యనారాయణ కోరారు ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు ప్రతిపక్షాలు సహితం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాలని, విమర్శలుచేసుకోకూడదని,ఆపదలో ఉన్న ప్రజలను వెంటనే ఆదుకోవాలనితెలియజేశారు.రైతులు పంటల పరంగా నష్టపోయారు. ప్రజలకు ఆస్తి నష్టం జరిగింది. వర్షం విలయ తాండవం చేయడం వల్ల అనేక ప్రాంతాలలో అనేక నష్టాలు చవిచూడడం జరిగింది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అన్ని రకాలుగా ఆదుకోవాలని టిఆర్ఎస్ (డి )తరఫున కోరుకుంటున్నాం ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కొత్తూరు శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పేరాల రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు బొక్క నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

తలమడుగు ఆగస్టు 29( నిజం చెపుతాం ప్రతినిధి ): గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు పంటలన్నీ నష్టపోతున్నాయి చేతికి అందివచ్చే పంటలు ఇప్పుడు నీటి పలు అవ్వడం తో కన్నీటి గోస పరం అవుతున్నారు రైతులు దేవాపూర్ గ్రామం లో భారీ వర్షాల వల్ల చెరువు కింద ఉన్న పొలాలు మొత్తం నీట మునిగియి దాదాపు గా 20 ఎకరాల వరకు పంటలు నీట మునిపోవడం జరిగింది అని రైతులు చెబుతున్నారు ఇప్పటి వరకు ఒక ఎకరాకు 20000 వేల రూపాయల వరకు ఖర్చు చెయ్యడం జరిగింది అని తక్షణమే ప్రభుత్వం నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు



# వైద్యరంగంలో కొత్తగూడెం జిల్లా కేంద్రం మరింత బలపడాలి

**- సేవా దృక్పథంతో వైద్యశాలలను నిర్వహించాలి**
**- వైద్య సేవలు పేదవర్గాల హక్కుగా మారే రోజులు రావాలి**
**- ఉషా మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపిన నేత**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 29(నిజం చెపుతాం ):: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ గ్రామాలకు కేంద్రంగా ఉన్న కొత్తగూడెం పట్టణం వైద్యరంగంలో మరింత బలోపేతం కావాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని ఓల్డ్ డిపో ఏరియాలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ ఉషా మల్టీ స్పెసిలిటీ అండ్ డయాలసిస్ ఆస్పత్రిని శుక్రవారం అయన ప్రారంభించి ఆస్పత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ వైద్యశాల వివిధ జబ్బులు, ప్రాణాంతక వ్యాధులు, కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న పేదవర్గాల ఆధునిక వైద్య సౌకర్యంలో అందుబాటులోకి వస్తుండటం శుభపరిణామమన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు కేవలం లాభాల కోసం కాకుండా ప్రజాసేవా భావంతో ముందుకు రావాలని, బలహీన వర్గాల ప్రజలకు తక్కువ ధరల్లో అవసరమైతే ఉచిత సేవలు అందించే దిశగా కృషి చేయాలని సూచించారు. వైద్యసేవలు అందరికీ హక్కుగా మారేలా ప్రభుత్వము కూడా ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించి, పేదలకు సహాయం అందించాలి అని డిమాండ్ చేశారు. ప్రారంభ కార్యక్రమంలో వైద్యులు నాగరాజు, విజయకుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, మైనార్టీ సంఘాల రాష్ట్ర నాయకులు నయీమ్ ఖురేషి, మాజీ కౌన్సిలర్లు యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణాచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రసూతి మరణాల సమీక్ష సమావేశం

**- డీఎం -హెచ్ ఓ డాక్టర్ ఎస్. జయలక్ష్మి**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ ఆగస్ట్ 29( నిజం చెపుతాం):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఎం %డ%హెచ్ ఓ డాక్టర్ ఎస్. జయలక్ష్మి అధ్యక్షతన పాల్వంచ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయంలో ప్రసూతి మరణాల సమీక్ష సమావేశం జరిగింది. సమావేశంలో, నాలుగు ప్రసూతి మరణాల కేసుల వివరణాత్మక సమీక్షలను సమర్పించారు. చంద్రుగొండ, ఎంపీ బంజారా కొమ్రారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి వైద్య అధికారులు హాజరై ప్రతి కేసుపై సమగ్ర నివేదికలను సమర్పించారు.ప్రతి గర్భిణీ స్త్రీని సకాలంలో నమోదు చేయడం, అధిక-ప్రమాదకర పరిస్థితులను గుర్తించడం అటువంటి కేసులను అధునాతన నిర్వహణ కోసం ఉన్నత రిఫెరల్ కేంద్రాలకు సూచించడం యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ ఎస్. జయలక్ష్మి నొక్కి చెప్పారు. ప్రసూతి మరణాలను నివారించడానికి కౌన్సెలింగ్ ఆరోగ్య విద్య కీలకమైన చర్యలు అని ఆమె హైలైట్ చేశారు, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండటానికి ప్రతి దురదృష్టకర సంఘటన ఒక పాఠంగా ఉపయోగపడాలని నొక్కి చెప్పారు.ఈ సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వి. మధువరన్, డాక్టర్ పి. స్పందన, డాక్టర్ భూపాల్ రెడ్డి, డిప్యూటీ డెమో ఎండీ ఫైజ్మోహియుద్దీన్ కూడా పాల్గొన్నారు, వారు చర్చలు సమీక్షలలో చురుకుగా పాల్గొన్నారు.వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రమాదాలను ముందస్తుగా గుర్తించడం మెరుగుపరచడం రోగులు ఆరోగ్య సంరక్షణ కార్మికులకు నిరంతరం అవగాహన కల్పించడం ద్వారా ప్రసూతి ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడంలో ఆరోగ్య శాఖ యొక్క నిబద్ధతను ఈ సమావేశంలో వివరించారు .

# తల్లితండ్రుల త్యాగాలు వృధా కాకుండా విద్యనభ్యసించాలి...






**- కష్టపడి చదివితే ఉన్నత స్థానాలు సాధ్యమే..**
**- డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఓరియంటేషన్ కార్యక్రమం**
**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తల్లిదండ్రుల త్యాగాలు వృధా కాకుండా విద్యార్థులు చదువును అభ్యసించి,ఉన్నత స్థాయికి చేరాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన ఇంజనీరింగ్ మరియు బిఎస్సి మొదటి సంవత్సరం విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ వి రామచంద్ర, జియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ మల్లికార్జున రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత విద్య కోసం ఇంటి నుండి దూరంగా పంపే సమయంలో అనేక అపోహలు కలిగి ఉంటారని, ఎలాంటి అపోహలు ఉంచకుండా విద్యార్థులను స్వేచ్ఛనిచ్చి చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత స్థానాలు మంచి పేరు సంపాదించగలరని ఆయన సూచించారు. ప్రతి సంవత్సరం ఇంజనీరింగ్ డే ను అందరం ఘనంగా నిర్వహిస్తామని మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల లేసి నివాళులు అర్పిస్తామన్నారు. కానీ ఆయన ఏ కళాశాల నుండి విద్యనభ్యసించారు, వారి యొక్క గురువులు గురించి ఎవరికీ తెలియదని ఆయన తెలిపారు. 1861 లో కర్ణాటకలో జన్మించి ఇంజనీరింగ్ లో ప్రతిభ కనబరిచి దేశానికై గర్వకారణ మైన అనేక ప్రాజెక్టులను రూపొందించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆధునిక సదుపాయాలు లేనప్పటికీ ఆయన కృషి, నిబద్ధతే నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ తాను విద్యనభ్యసించేటప్పుడు ఎటువంటి సదుపాయాలు లేవని కిలోమీటర్ల దూరం నడిచి విద్యనభ్యసించే వాళ్ళమని కానీ మంచి ఉపాధ్యాయులు, ల్యాబ్ సౌకర్యాలు ఉండటం వల్ల నైపుణ్యం సాధించి ఈ స్థాయికి చేరుకోగలిగామని ఆయన అనుభవాలు విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థులు పుస్తకాలతో పాటు ప్రత్యక్ష అనుభవాల ద్వారా నైపుణ్యాన్ని సాధించాలని ఆయన తెలిపారు. విద్యార్థులకు ఆయన తాను విద్యార్థి దశలో అనుభవాలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా యూనివర్సిటీలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక వసతి గృహాలు, ల్యాబ్లు ఆడిటోరియం మరియు క్రీడా మైదానం వంటి సదుపాయాలు కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ మన జిల్లాలో స్థాపించడానికి గల కారణం జిల్లాలో కోల్ మైన్స్, హెవీ వాటర్ ప్లాంట్, వేడి నీటి గుంతలు వంటి జియోలాజికల్ వైవిధ్యం ఉండటం వలన ఈ యూనివర్సిటీ ఇక్కడ స్థాపించడం జరిగిందని దీని ద్వారా విద్యార్థులు జియాలజీలో ప్రత్యక్షంగా అధ్యయనం చేయడం ద్వారా నైపుణ్యం సాధించవచ్చు అని తెలిపారు. విద్యను అభ్యసించిన అనంతరం దేశ విదేశాల్లో విస్తృతంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ స్పష్టం చేశారుఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జగన్మోహన్ రాజు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాము, కళాశాల ప్రొఫెసర్లు, సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు పోతే కానీ పట్టించుకోరా?





**- ఈ గుంతలు అధికారులకు.. కనిపించవా..**

చర్ల ఆగస్టు 29( నిజం చెపుతాం) అధికారులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో ఈ ఫోటోలు చూస్తే ఇట్టే అర్థమవుతుంది..వివరాల్లోకి వెళితే ఆయిల్ బంక్ ఏరియాలో గల చికెన్ షాపు సమీపంలో ప్రధాన రహదారిపై భారీ గుంత ఏర్పడింది. అయితే గత మూడు రోజులుగా కురిసిన వర్షాలకు ఆ గుంత నీటితో నిండిపోయింది. స్థానికులు సూచిక బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ దృశ్యాలు చూస్తున్న ప్రజలు ప్రజలు ప్రాణాలు కోల్పోతే తప్ప అధికారులు పట్టించుకోరా? అంటు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతను పూడ్చలని మండల ప్రజలు కోరుతున్నారు...

# ఓటర్ల జాబితా అవకతవకలపై తహసీల్దార్ కి వినతి పత్రం అందజేస్తున్న బక్కయ్యగూడెం గ్రామ పౌరులు.

నేరేడుచర్ల, ఆగస్టు 29/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలం బక్కయ్యగూడెం గ్రామ ఓటర్ జాబితాలో చోటు చేసుకున్న అవకతవకలపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం గ్రామ పౌరులు తహసీల్దార్ సురిగి సైదులు, ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. బి.ఎల్.ఓ. 2025 ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడి గ్రామానికి సంబంధం లేని వ్యక్తులు, గత పది సంవత్సరాల క్రితం గ్రామం నుంచి వెళ్లిపోయిన వారిని, వారి బంధువులను తిరిగి ఓటర్ల జాబితాలో చేర్పిస్తున్నారని ఆరోపించారు. మిర్యాలగూడ, నేరేడుచర్ల మున్సిపాలిటీల్లో ఓటర్లుగా ఉన్న వారిని, చనిపోయిన వారి పేర్లపైన ఉన్న డబుల్ ఓట్లను కూడా తొలగించడం లేదని, వార్డుల విభజనలో కుటుంభ సభ్యులు ఓట్లను తారుమారు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి గ్రామంతో సంబంధం లేని ఓట్లను తొలగించి ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చూడాలని కోరారు. వినతి ప్రతం అందజేసిన వారిలో



గ్రామ మాజీ ఉపసర్పంచ్ కరణం నరసయ్య, శానం లక్ష్మయ్య, బి. నాగరాజు, సంపత్, నరేష్, వెంకటేశ్వర్లు, లింగయ్య, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.వా

# అన్న ప్రసాద వితరణ చేసిన వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు..

నేరేడుచర్ల, ఆగస్టు 29/నిజం చెపుతాం న్యూస్: వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని ఆటోనగర్ లో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద శుక్రవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు గణపతిని దర్శించుకోని అన్న ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇంచార్జీ సరికొప్పుల నాగేశ్వరరావు, బిజేపీ రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు అనంతయ్య, జావిద్, ధనమూర్తి రెడ్డి, పాండునాయక్, మాలాద్రి, సుబ్బారావు, నరసింహరావు, సాయి, నాగేశ్వరరావు, నరసయ్య గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి క్రీడల దినోత్సవం...

**- క్రీడలు పోటీలుప్రారంభించిన.ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి.**

నేరేడుచర్ల, ఆగస్టు 29 /నిజం చెపుతాం న్యూస్: క్రీడలతో స్నేహభావం పెంపొందడంతో పాటు శారీరక ధృఢత్వం ఏర్పడుతుందని ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ యడవల్లి అశోక్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం స్థానిక జెడ్పీహెచ్స్ పాఠశాలలో ప్రారభంచిన మండలస్థాయి క్రీడా పోటీలను ఎంఈవో సత్యనారాయణ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు మానసికోల్లాసంతో పాటు వారిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యం భయటకు వస్తుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఉత్తమ క్రీడాల్లో కూరులుగా ఎదగాలని సూచించారు. జాతీయ స్థాయిలో అదే క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సహాలు అందుతున్నాయని, గ్రామీణ స్థాయిలో కొందరు దాతల సహకారం, ప్రోత్సహంతో క్రీడలు నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి,



నేరేడుచర్ల జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఏఈ శ్రీనివాస రెడ్డి, ఎస్ఎఫ్ ప్రతినిధులు యాదగిరి. ఏసు పాదం. అశోక్, శ్రీనివాస్, బాస్కర్, ప్రియదర్శిని, అరుణ, ఆదినారాయణ, ఉపాధ్యాయులు రషీర్, జానికి రాములు, నాగమణి, నరసింహారావు, రామ్మూర్తి, జనార్ధన్త, విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుభాషా దినోత్సవం...



**- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో.**

నేరేడుచర్ల, ఆగష్టు 29/నిజం చెపుతాం న్యూస్:భాషోద్యమ పితామహుడు' గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా పి.యంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఉపాధ్యాయులు, విద్యార్థులు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . "పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం నేటి నుండి పది రోజులు పాటు పఠనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విద్యార్థులు తెలుగు భాష చక్కగా చదవడం,వ్రాయడంలో మెరుగుదల సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగు భాషోపాధ్యాయులు బికోజి ,రామమూర్తి ,బాలు,ఖుర్షీద్ ఖాన్, జానకి రాములు ,శౌరి, నాగమణి,నరసింహారావు,వెంకటేశ్వర్లు,అర్జున్,యాదగిరి,నాగేష్, వినోద్,లాలు సాయిబ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# రాజకీయ పార్టీల సమావేశం..

**- మండల పరిషత్ అధికారి ప్రకటన**

పాలక వీడు ఆగస్టు 29 నిజం చెపుతాం న్యూస్ 30.8.2025 ఉదయం 10:00 పాలక వీడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన అధ్యక్ష కార్యదర్శుల సమావేశం ఏర్పాటు చేసినట్లు పాలకవీడు మండల పరిషత్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన డ్రాఫ్టు పోలింగ్ జాబితా మరియు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా రాజకీయ పార్టీల సూచనలు సలహాల స్వీకరించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు రాష్ట్ర ఎన్నికల కమిషనర్, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం హైదరాబాదు వారి ఆదేశానశారం జిల్లాలో జరగబోవు గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికల నిమిత్తం డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ మరియు డ్రాఫ్ట్ పోలీస్ స్టేషన్ల ప్రచురణ నిమిత్తం నోటిఫికేషన్ జారీ చేయనైనదని కావున అన్ని రాజకీయ పార్టీలు సకాలంలో హాజరు కావాలి ఆయన విజ్ఞప్తి చేశారు

# విశ్రాంతి ఉద్యోగస్తుల సామూహిక జన్మదిన వేడుకలు

**- సంఘం అధ్యక్షులు పూర్ణచంద్రారెడ్డి ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల, ఆగష్టు 29/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల మండలం విశ్రాంత ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకలు శుక్రవారం చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి అధ్యక్షతన పెన్షనర్స్ భవనమునందు నిర్వహించారు. జి రామస్వామి,ఎస్.కె మౌలానా వై లక్ష్మీకాంతమ్మ కే వేరోనికమ్మ యు. కమలమ్మ పి శ్రీరామ్ రెడ్డి, కె కళావతి,ఎస్ లక్ష్మమ్మ, ఎస్ పురుషోత్తమరావు, ఆర్ విమల,జి రంగారెడ్డి, లకు పెన్షనర్స్ సంఘము తరపున వీరికి పుట్టినరోజు వేడుకల సందర్భంగా శాలవా పూలదండలతో సన్మానము జరిపించడమైనది ఈ వేడుకలలో రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘం నాయకులు పి సత్యనారాయణ,బి బుద్ధారెడ్డి,బి



సుందరయ్య, ఎస్ సీతారాములు,కే రంగారెడ్డి, పితే రోజమ్మ, సిహెచ్ వీరభద్రరావు,ఎం వెంకటేశ్వర్లు,లక్ష్మారెడ్డి, పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్బంగా అనాధాశ్రమంలో బెడ్ సీట్లు పంపిణీ

గరిడేపల్లి ఆగష్టు 29(నిజం చెపుతాం) గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన ఏడిపాల కనకా రెడ్డి, శ్రీదేవి దంపతుల కుమారుడు శివా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం గరిడేపల్లి మండలంలోని జిప్స్ అనాధాశ్రమంలో 22 మంది పిల్లలకు రూ.12,000 విలువైన బెడ్ షీట్స్, మిఠాయిలు, పండ్లు పంపిణీ



చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సామాజిక కార్యకర్త ఆకుల రాము మాట్లాడుతూ పిల్లల పుట్టినరోజులను ఆడంబరాలకు ఖర్చు చేయకుండా, ఇలాంటి సేవా కార్యక్రమాలకు వినియోగిస్తే సమాజానికి మేలు జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమం లో భూపతి రెడ్డి, వెంకట్రావమ్మ, శ్రీవాణి, ఆశ్రమ నిర్వాహకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి తీవ్ర గాయాలు

గరిడేపల్లి ఆగష్టు 29(నిజం చెపుతాం) గరిడేపల్లి మండలంలోని ఎల్బీనగర్ గ్రామంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డాడు. గ్రామస్తుల తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మేడే లింగయ్య రోడ్డు దాటుతున్న సమయంలో నేరేడుచర్ల వైపు నుంచి గరిడేపల్లి వైపు వస్తున్న బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆయన తలకు బలమైన గాయాలయ్యాయి. సంఘటన జరిగిన వెంటనే స్థానికులు స్పందించి గాయపడిన లింగయ్యను 108 అంబులెన్స్ ద్వారా హుజూర్నగర్ ఏరియా హాస్పిటల్‌కు



తరలించారు. ప్రమాద సమయంలో 108 సిబ్బంది ఈఎంటి నాగరాజ్, పైలెట్ రషీద్ తక్షణ చికిత్స అందించి ఆసుపత్రికి తరలించారు.

# గీతా కార్మికులలకు ఐడి కార్డ్స్ అందజేత



నాగారం ఆగస్టు 29. నిజం చెపుతాం నాగారం మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో శుక్రవారం నాడు గీత కార్మికులకు ఐడి కార్డ్స్ అందజేసిన తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కాపురి శ్రీకాంత్ గౌడ్. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ పొదుల శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, సందీప్ గౌడ్, వెంకన్న గౌడ్, లింగయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# గణేష్ మండపాల వద్ద కుంకుమ పూజలలో పోటెత్తిన మహిళలు





కోదాడ, ఆగస్టు 29 ( నిజం చెపుతాం ) మూడవరోజు పట్టణం లోని గోపిరెడ్డి నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మండపం వద్ద మహిళలకు కుంకుమ పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు ఆ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజా కార్యక్రమాలు విజయవంతం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు పట్టణ ప్రజలు వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసి స్వామివారు ఆశీస్సులు తీసుకోవాలన్నారు పూజలో పాల్గొన్న మహిళా భక్తులకు కమిటీ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు అనంతరం తీర్థప్రసాదాలు అందించారు గణేష్ మండపం వద్ద రావెళ్ల కృష్ణారావు మాలతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు రెడ్డి మల్ల వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు రావెళ్ల కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి బాడిషా రామారావు, కమిటీ సభ్యులు ఎర్రసాని మహేష్ రెడ్డి పెద్దిరెడ్డి రవీందర్ రెడ్డి అంబురి వెంకటరెడ్డి, వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం వెంకట్ రెడ్డి, గాయం బ్రహ్మానంద రెడ్డి, పింగళి వెంకటేశ్వర్ రెడ్డి, యర్ర సాని వెంకటరెడ్డి, పరిపూర్ణ చారి తదితరులు భక్తులు పెద్దలు పాల్గొన్నారు.

# మతసౌహార్ధానికి ప్రతీకగా నిలిచిన మొహమ్మద్ ( హజ్జీ)



భద్రాచలం ఆగస్టు 29 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం: మరోసారి మతసౌహార్ధానికి నిదర్శనంగా నిలిచింది. గోదావరి తీరంలోని ఈ పట్టణం ఎప్పటి నుంచో భక్తి, మానవత్వానికి చిరునామాగా ఉంది. తాజాగా పట్టణానికి చెందిన మొహమ్మద్ ఆసాద్ హజ్జీ భద్రాద్రి మహారాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపానికి వచ్చి వినాయక స్వామి దర్శనం చేశారు. ఆయన పూజా కార్యక్రమాలలో పాల్గొని రూ.5,116 గణేష్ చందా అందించడం ద్వారా ఔదార్యాన్ని చాటుకున్నారు. ఆసాద్ హజ్జీ ఈ చర్యతో హిందూ%-%ముస్లిం సోదరభావానికి ఒక కొత్త దిశ చూపించారు. మతాల మధ్య విభజనల కంటే మానవత్వమే గొప్ప మతమని గుర్తుచేశారు. ఈ సందర్భంగా మండపం హిందూ ముస్లిం భాయ్‌భాయ్ నినాదాలతో మార్మోగింది. భద్రాద్రి మహారాజ్ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించి సన్మానించారు. మతపరమైన సంప్రదాయాలను గౌరవించడం, ఇతరుల పండుగలలో భాగస్వామ్యం కావడం సమాజంలో స్నేహపూర్వక వాతావరణం ఏర్పరుస్తుందని ఈ సంఘటన మరోసారి స్పష్టం చేసింది. భద్రాచలంలో జరిగిన ఈ సంఘటన ఒక పట్టణానికి మాత్రమే కాకుండా దేశమంతటికీ ఆదర్శం కావాలని. ఐకమత్యమే భారతీయ సంస్కృతి అని ఆచరణలో చూపించిన సంఘటనగా పలువురు ప్రముఖులు తెలియజేశారు.

# తెలుగు విభాగం ఆధ్వర్యంలో ' గిడుగు రామమూర్తి జయంతి



భద్రాచలం ఆగస్టు 29(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం: ప్రభుత్వ డిగ్రీ కళాశాలల! తెలుగు విభాగం ఆధ్వర్యంలో ' గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించి తెలుగువ్యవహారిక భాషాదినోత్సవమును ఘనంగా నిర్వహించినారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ జాన్ మిల్టన్ మాట్లాడుతూ గిడుగు రామమూర్తి సేవలను కొనియాడారు. వ్యవహారిక భాషా పరిపుష్టికై గిడుగు చేసిన కృషిని వివరించారు. అక్షత వహించిన తెలుగు విభాగాధిపతి డాఎం కపిల భారతి మాట్లాడుతూ సవర భాషకోసం, వాటి చేసిన అవిశ్రాంత పోకాటం గూర్చి వివరించారు. కళాశాల వైస్ అన్సిసావ్ కవీల మాట్లాడుతూ తెలుగు భాషా గొప్పతనం జొన్నవ్యల గురించి విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమములు విద్యార్థులు గిడుగు చేసిన భాషా సేవ గుచ్చి ప్రసంగించారు. ఈ కార్యక్రమములు కళాశాల అకడమిక్ కో- ఆర్డినేటర్ హేమజ తెలుగు దధ్యాసకులు రాంబాబు. డాఎ సుబ్బరాజు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమం ని విజయవంతం చేశారు.

# స్థానిక సమస్యలపై నిరంతర పోరాటం సిపిఎం



హుజూర్ నగర్ ఆగస్టు 29 నిజం చెపుతాం న్యూస్ గ్రామాలలో పేరుకుపోయిన మౌలిక సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా సభ్యులు దుగ్గీ. బ్రహ్మం మండల కార్యదర్శి పోసనబోయిన. హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం హుజూర్నగర్ మండల పరిధిలోని అంజలిపురం గ్రామంలో సిపిఎం ప్రజా పోరు బాటలో భాగంగా గ్రామ వార్డులలో సర్వే నిర్వహించాము ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ వార్డులలో ప్రజల మౌలిక సమస్యలు ప్రభుత్వం ఇస్తామన్న ఆరు గ్యారెంటీ ల గురించి మా ఈ సర్వేలో మా దృష్టికి అనేక సమస్యలు వచ్చాయి ఇందిరమ్మ ఇల్లు లేక ఇండ్లకు పట్టాలు కట్టుకొని ఉ ంటున్నారు మరికొందరు ఉండలేక కిరాయిలకు ఉండి కిరాయిలు కట్టలేని పరిస్థితిలో ఉన్నారు అట్లాగే వార్డులలో కరెంటు పోల్స్ లేక వీధులలో లైట్లు లేక చీకటి పడగానే బిక్కు బిక్కు మంటూ ఉ ంటున్నామని అన్నారు అట్లాగే కొన్నిచోట్ల సిసి రోడ్లు ఉన్నాయి కానీ డ్రైనేజీ లేక వర్షం వచ్చినప్పుడు వర్షపు నీరు ఇండ్లలోకి చేరుతున్నాయని అన్నారు ఇంటి చుట్టూ కంపచెట్లతో భయంకరంగా ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు ఈ సమస్యలు అధికారుల పరిధిలోనే పరిష్కారమయ్యే సమస్యలు వాటిని పరిష్కరించండి ముఖ్యమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు గ్రామాలలో స్థలం ఉండి ఇండ్లు కట్టుకునే వారికి కేంద్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇస్తామని ఎన్నికల ముందు వాగ్దానం చేసింది రాష్ట్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పింది కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదల ఇంటి నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా 1, 2 మినహా మిగతా వాగ్దానాలు ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని అన్నారు రేషన్ కార్డులు కూడా ఇంకా కొంతమందికి రాలేదని అన్నారు వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద జాబు కార్డు ఉండి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఆత్మీయ భరోసా ఇవ్వాలి నిరుద్యోగులకు రాజు యువ వికాసం పథకాన్ని వెంటనే అమలు చేయాలి అంజలి పురం గ్రామంలో రేషన్ షాపు సమస్య దృష్టిలో పెట్టుకోవాలని ప్రత్యేక రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని గ్రామాలలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది అలాగే కోతుల బెడద సైతం ఉంది బడికి వెళ్లే పిల్లలపై వృద్ధులపై దాడి చేస్తున్నాయి ఈ బెడద నుండి ప్రజలను రక్షించాలని అన్నారు గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి ప్రభుత్వాన్ని కోరినారు ఈ కార్యక్రమంలో కొప్పుల. నాగమ్మ షేక్ .ఖాసిం షేక్ .సైదా తేనె .సీతారాములు జిట్టేబోయిన. అరవిందు పట్టేటి. భాగ్యమ్మ త్రివేణి సైదమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# సారంగాపూర్ మండల్ తాండ్ర. జి, వైకుంఠ పూర్, కంకెట గ్రామలలో పర్యటించిన మాజీ మంత్రి



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 29 (నిజం చెపుతాం)గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సారంగాపూర్ మండలంలోని కంకెట, వైకుంఠ పూర్ గ్రామల మధ్య రోడ్డు తెగిపోవడం జరిగింది. వైకుంఠ పూర్ చెరువు నీరు చేరడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి వెంటనే గ్రామానికి చేరుకుని పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు ఆయనతో పాటు జిల్లా నాయకులు,పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, రమణ రెడ్డి,దశరథ రాజేశ్వర్,రమణ రెడ్డి,రమేష్ రెడ్డి,సారంగాపూర్ మార్కెట్ డైరెక్టర్ సాదప్రశాంత్,సారంగాపూర్ మండల నాయకులు మిర్ద సాయన్న,సాక్ పెల్లి సురేందర్ భూమేష్, మోహన్,మల్లారెడ్డి, చిన్నయ్య, కూడా చెరువు వద్ద పర్యటించి పరిస్థితిని అంచనా వేశారు.గ్రామ ప్రజలతో మాట్లాడిన మాజీ మంత్రి, వారి సమస్యలను విని వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. చెరువు బలహీనమైన గట్టులను పటిష్టం చేయాలని సూచించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని మాజీ మంత్రి హామీ ఇచ్చారు.పంట నష్టం పోయిన రైతుల వివరాలను నిర్మల్ కలెక్టర్ కి తెలియ జేయాలనీ తాండ్ర, జి, వైకుంఠపూర్, కంకెట మూడు గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.వీరితో జిల్లా నాయకులు, సారంగాపూర్ మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# లంగర్ హౌస్ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం...





గండిపేట్, ఆగస్టు 29 (నిజం చెపుతాం): లంగర్ హౌస్ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ముఖ్యఅతిథిగా టి. రాజా సింగ్ పాల్గొని మాట్లాడుతూ నూతన సంఘం కమిటీ సభ్యులకు శుభాభినందనలు తెలిపారు. సంఘంలోని ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి గుర్తింపుని ఇవ్వాలని పేదవారికి సహాయ సహకారాలు అందించాలని ఆయన నూతన కమిటీకి సూచించారు. రాబోయే తరంలో లంగర్ హౌస్ లో నూతన కమిటీ ఆధ్వర్యంలో కొత్త భవనాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. కాగా హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సరాబు లక్ష్మణ్ గుప్తా నూతన కమిటీ అధ్యక్షునిగా వెంకట మాతూర్, ప్రధాన కార్యదర్శిగా రెడ్డి శెట్టి కృష్ణమూర్తి గుప్త, కోశాధికారిగా పార్షి లక్ష్మణ్ గుప్త, ఉపాధ్యక్షులు మలిపెద్ది రాములయ్య, పిఆర్వో భీమిశెట్టి దశరథం గుప్త తో పాటు కమిటీ సభ్యులను ప్రమాణ స్వీకారోత్సవం చేయించారు.ప్రత్యేక ఆహ్వానితులు పోల్సారు రమేష్ గుప్త,జిల్లా ఆర్య వైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు దయాకర్ గుప్త, ద్వాదశ జ్యోతిర్లింగాల ఆర్య వైశ్య నిత్య అన్న సత్రం ట్రస్ట్ అధ్యక్షులు యాద అశోక్ కుమార్ గుప్తా, జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి సదానందం గుప్తా, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కటకం శివకుమార్ గుప్త, కోశాధికారి లింగం ప్రకాష్ గుప్త, లంగర్ హౌస్ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు బాబురావు, కంచర్ల వెంకటేష్ గుప్తా, ముత్యాల శ్రీనివాస్ గుప్తా, బిజెపి నాయకులు ఉమారాణి, ఉదయ్ కుమార్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సోషల్ మీడియా ఇల్లంతకుంట మండల అధ్యక్షుడిగా నియమకం



ఇల్లంతకుంట ఆగస్టు29(నిజం చెపుతాం) తెలంగాణ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా ఇల్లంతకుంట మండల అధ్యక్షుడిగా నా నియమకానికి సహకరించిన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కి, రాష్ట్ర అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి గారికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు హృదయపూర్వక ధన్యవాదములు .నాకు ప్రత్యక్షంగా,పరోక్షంగా శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ,నా శ్రేయోభిలాషులకి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదములు.ప్రజా ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నా వంతు కృషి చేస్తానని తెలుపుతున్నాను

# ప్రతి మహిళా వ్యాపారవేత్తగా, పారిశ్రామికవేత్తగా ఎదిగేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి

## - రాష్ట్రం మహిళా కమిషన్ చైర్ పర్సన్ డా.రాయపాటి శైలజ



కాకినాడ, ఆగస్టు 29 (నిజం ప్రతినిధి) ప్రతి మహిళ వ్యాపారవేత్తగా, పారిశ్రామిక వేత్తగా ఎదిగేలా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం, రక్షణలను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ డా.రాయపాటి శైలజ కోరారు.శుక్రవారం కాకినాడ జిల్లాలో పర్యటించిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ ఉదయం స్థానిక స్మార్ట్ సిటీ సమావేశ హాలులో ఐసిడిఎస్ విభాగం మహిళల సంక్షేమం, భద్రత, హక్కులు అంశాలపై నిర్వహించిన జిల్లా స్థాయి అవగాహనా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. అనంతరం మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, మహిళా కమీషన్ చేపడుతున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల భద్రత, రక్షణ కేవలం ప్రభుత్వం, పోలీసులు ఒక్కరిదే బాధ్యత కాదని సమాజంలో ప్రతి ఒక్కరూ ఈ బాధ్యత స్వీకరించేందుకు ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వం ఎన్ని వనరులు కల్పించినా, పోలీస్ విభాగం ద్వారా శక్తి యాప్, శక్తి టీమ్స్, మహిళా పోలీస్ స్టేషన్ వంటి ఎన్ని వ్యవస్థలు ఏర్పాటు చేసినా, మహిళలపై అక్కడక్కడా లైంగిక వేధింపులు, దాడులు ఇంకా జరుగుతునే ఉన్నాయని, అవగాహన లోపం వల్లే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని, మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా ప్రతి చోటా, వేసవి సెలవుల్లో కూడా కిశోర వికాశం వంటి కార్యక్రమాల ద్వారా గుడ్ టచ్, బాడ్ టచ్, పోక్సో, పోస్ తదితర చట్టాల గురించి బాలికలకు అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. మహిళా కమీషన్ ద్వారా ఈ అవగాహనా కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా మరింత విస్తృతంగా చేపడుతున్నాం. మహిళల రక్షణ దిశగా కమిషన్ చేపట్టిన కార్యక్రమాలు మంచి ఫలితాలనిస్తున్నాయని, ఇటీవల వెలువడిన జాతీయ స్థాయి స్వర్వేలో వైజాగ్ నగరం దేశంలో బాలికలకు అత్యంత భద్రమైన నగరాల్లో ఒకటి గాపేర్కొనడం మనందరం ఆనందించే అంశమన్నారు. కేవలం వైజాగ్ నగరమే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని ప్రతి ఊరిని ఆడ పిల్లలకు భద్రమైనదిగా తీర్చి దిద్దడమే లక్ష్యాంగా మహిళా కమీషన్ పనిచేస్తోందని, ఇందుకు అందరి సహకారం అవసరమని తెలిపారు.ఆడబిడ్డలు, మహిళల పై అకృత్యాలు జరిగినపుడు, వాటిపై ధైర్యంగా ఫిర్యాదు చేసేదంకు బాధితులు ముందుకు రావాలని, రిపోర్టింగ్ పెరిగి నేరస్తులకు శిక్షలు పడితే, నేర ప్రవృత్తి కలిగిన వారికి వణుకు పుట్టించే గట్టి హెచ్చరికలుగా నిలుస్థాయని, లింగ పరమైన నేరాలు తగ్గుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వల్ల ఎక్కువ మంది మహిళలు బయటికి వచ్చి ఆర్థికాభివృద్ది కార్యక్రమాలలో పాల్గొంటారని, తద్వారా మహిళా సాధికారత మరింత పెరిగి, రాష్ట్ర అర్థిక వ్యవస్థలో మహిళలు కీలక భూమిక వహిస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న రక్షణ, ప్రోత్సాహాలను మహిళులు సద్వినియోగం చేసుకోవాలని చైర్ పర్సన్ డా.రాయపాటి శైలజ కోరారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం

**- పిఠాపురం భాష్యం స్కూల్ లో**






పిఠాపురం కాంసెన్సీ (నిజం రిపోర్టర్) ఆగస్టు 29స్థానిక పిఠాపురం భాష్యం పాఠశాలలో గిడుగు రామ్మూర్తి పంతులు మరియు హాకీ క్రీడాకారుడు ధ్యాన్చంద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగు భాష ఔనత్యం గురించి మరియు వ్యవహారిక భాషగా తెలుగును అందరికీ అందించిన వ్యక్తి గిడుగు రామ్మూర్తి గారు అని పాఠశాల ప్రిన్సిపల్ పోలుపర్తి వేణు తెలియజేశారు. హాకీ మాంత్రికుడిగా పేరుగాంచి భారతదేశ కీర్తిని ఒలంపిక్స్ దాకా తీసుకెళ్లిన ఘనత మేజర్ ధ్యాన్చంద్ కు చెందుతుందని పాఠశాల ప్రైమరీ హెచ్ఎం శ్రీమతి అరుణ తెలియజేశారు. తెలుగు భాష మీద వ్యాసరచన మరియు పద్య పఠనం, క్విజ్ నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.సుప్రసిద్ధ కవులను మరిపించేలా విద్యార్థిని, విద్యార్థులు వివిధ వేషధారణలో పాఠశాలకు వచ్చారు. ఆదికవి నన్నయ, తిక్కన, ఎర్రన మరియు ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయలు, కవయత్రిమొల్ల, తెలుగు తల్లి వేషాధారణలో విద్యార్థినీ విద్యార్థులు పాఠశాలలో సందడి చేశారు సాంప్రదాయ వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు విద్యాసంస్థల చైర్మన్ శ్రీ భాష్యం రామకృష్ణ గారు విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు

# బునాదిగాని కాలువలో నీళ్లులేక వెలవెల బోతున్న భూములు



వలిగొండ ఆగస్టు 29 (నిజం చెపుతాం) భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు బోళ్ళ సుదర్శన్ ఆధ్వర్యంలో బునాదిగాని కాలువను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణ రెడ్డి హాజరై మాట్లాడుతూ వలిగొండ మండలంలో మూసి పరివాహక గ్రామాలు జలధిర్బంధంలో అల్లాడుతుంటే, ఇదే మండలంలో ఉన్న బునాదిగాని కాలువ పరిసర గ్రామాల ప్రజలు నీళ్ల సదుపాయం లేక తమ యొక్క భూములను బీడు భూములుగా ఉంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. బునాదిగాని కాలువ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడు పట్టించుకోవడంలేదని, ఈ కాలువ గనుక వెడల్పు చేసి, కాలువలోపల మొలచినటువంటి చెట్లను, బండరాలను తొలగించినట్లయితే ఈ కాలువ గుండా నీళ్లు సక్రమంగా ప్రవహించి పహిల్వాన్ పురం గ్రామ పరిధిలోని బునాదిగాని చెరువు నిండి ఆ చెరువు కింద ఉన్నటువంటి రైతుల యొక్క భూములు సస్యశ్యామలం అవుతాయని ఆయన అన్నారు. కానీ ఈ కాంగ్రెస్ స్థానిక ఎమ్మెల్యే సొంత మండలం ఐనా కూడా ఈ కాలువ గురించి ఏమాత్రం పట్టించుకోకపోవడం చాలా సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఈ కాలువ ద్వారా వచ్చే నీటిని బునాదిగాని చెరువు నిండడం వల్ల మండలంలోని పులిగిల్ల, దాసిరెడ్డిగూడెం పరిసర గ్రామాలే కాక, ఆత్మకూరు మండలంలోని కాటేపల్లి, ధర్మారం పరిసర గ్రామాలు కూడా ఈ నీటితో సస్యశ్యామలం అవుతాయని తెలియజేశారు. ఇక్కడికి వచ్చిన రైతులతో మాట్లాడుతుంటే ఈ పంటకు కూడా నీరు రాకుండా తుక్కపురం గ్రామ పరిధిలోని కాపుగూడెం దగ్గర కల్వర్టు పనులు అసంపూర్తి కారణంగా ఈ పంటకు ఈ కాలువగుండా వర్షపు నీళ్ళు రాకుండా అడ్డుకట్ట వేయడం వల్ల కనీసం ఈ పంటకు పూర్తి నీటిని వినియోగించుకోలేకపోయాని తెలియజేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, ఎంపీ స్పందించి ప్రభుత్వంతో మాట్లాడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల భారతీయ జనతా పార్టీ మండల శాఖ, జిల్లా శాఖల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు నరోత్తం రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కందుల తానేష, జిల్లా నాయకులు మైసొల్ల రామనర్సు, బిజెపి వలిగొండ మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షులు గంగాధరీ దయాకర్, మందుల నాగరాజు, యువర్ మోర్చా జిల్లా నాయకులు బుంగమట్ల మహేష్, యువమోర్చా మండల అధ్యక్షుడు మందడి రంజిత్ రెడ్డి, పహిల్వాన్ పురం బూత్ అధ్యక్షులు బంధారపు లింగస్వామి, కర్రే రామకృష్ణ, నవీన్ రెడ్డి, సందీప్, మహేష్, రైతులు పైళ్ళ దేవలాల్ రెడ్డి, గొర్ల ఐలయ్య, గొర్ల శ్రీశైలం, గొర్ల పాండు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిండి సమస్యల పై బి. జె. పి ఆధ్వర్యంలో శాసన సభ్యునికి వినతి పత్రం



డిండి ఆగస్టు 29, నిజంచెపుతాం: డిండి మండల కేంద్రానికి మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమంలో భాగంగా నేడు విచ్చేసిన శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ గారికి డిండి మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డిండి మండల కేంద్రం లో ఎన్నో ఏళ్లుగా ఉన్న జటిలమైన సమస్య ఐబి భూముల విషయం గురించి రైతులకు పట్టాలు ఇచ్చే విదంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, మరియు రోడ్డుపై నివాసం ఉంటూ తాత్కాలిక రేకుల షెడ్లు వేసుకుని వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారులకు శాశ్వత పరిష్కారం చూపాలని, అంగడి బజారు లో నిర్మించిన సి సి రోడ్ కు ఇరు వైపుల డ్రైనేజి నిర్మించాలని, డిండి గ్రామం లో కోతుల నివారణకు చర్యలు గైకోనగలరని డిండి గ్రామంలో గల గ్రామదేవతలు అయినా బొడ్రాయి కోటమైసమ్మ పోచవ్వ గుడుల వద్ద గ్రామం ఏర్పడ్డప్పుడు కేటాయించిన స్థలానికి హద్దు రాళ్లు ఏర్పాటు చేసి ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని,డిండి లో గల స్మశానా వాటికలో ఎలాంటి మౌలిక వసతులు లేవు కావున ఏర్పాటు కు ఆదేశించాలని శాసన సభ్యులకు బాలునాయక్ గార్కి వినతిపత్రం ఇవ్వడం జరుగింది ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ అమనగంటి కృష్ణ. మండల అధ్యక్షులు సింకారు సైదా. అమనగంటి రాధిక కృష్ణ. మాజీ మండల ప్రదేశిక సభ్యురాలు డిండి. బాధమోని సాయి గౌడ్. గాయాల రాఘవేంద్ర. నోముల సాయి యాదవ్. అనేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్స్ ను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు




మోటకొండూరు: ఆగస్టు 29(నిజం చెపుతాం) మోటకొండూరు మండల కేంద్రంలో ఆలేరు అసెంబ్లీ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో-కోఆర్డినేటర్ భుమాండ్ల ఉమేష్,మోటకొండూరు మండల యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొల్లూరి హరిబాబు,కో-కోఆర్డినేటర్ గువ్వ మహేష్ పట్టణ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య,మోటకొండూరు మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జూకంటి మధు ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండు రంగం గౌడ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు,జిల్లా నాయకులు భుమాండ్ల శ్రీనివాస్ పాల్గొని శాలువాతో సత్కరించి,స్వీట్లు పంచి వారికి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు భుమాండ్ల అశోక్,మాజీ ప్రధాన కార్యదర్శి వంగాల మల్లేష్ గౌడ్,మాజీ వార్డు సభ్యులు కాంభోజు నాగరాజు,ఆలేరు అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్,ఆరెగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు పేరబోయిన కార్తీక్,పంతంగి ఉదయ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనంతల ఎల్ రెడ్డి,గండికోట శీను,ఇరుగదిండ్ల గణేష్,బోట్ల నాగులు,వట్టిపెల్లి మధు, భూమండ్ల మధు,రేగు బాలరాజు,రేగు మణికంఠ మరియు యువజన కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



ఆలేరు, ఆగస్టు 29 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో మేరా యువ భారత్ యాదాద్రి జిల్లా సౌజన్యంతో,ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య ఆధ్వర్యంలో ప్రపంచ క్రీడాకారుడు,హాకీ మాంత్రికుడు ధ్యాన్చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని క్రీడాకారుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖ క్రీడాకారులు,కోచ్లు, ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కబడ్డీ క్రీడాకారుడు కటిక శ్రీనివాస్,సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు మాదాన్ ఫిలిప్,సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ మాదాన్ జోసఫ్,అథ్లెటిక్స్ కోచ్ పూసలోజి కృష్ణ,జాతీయ కొకో క్రీడాకారుడు పూల చంద్రకుమార్,హాకీ కోచ్ మురళి,వ్యాయామ ఉపాధ్యాయులు యాట సందీప్,ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు కళ్యాణ్,లక్ష్మీకాంత్,తుంగ పాండు,వోట్టపు మాధవ్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో మూడో రోజు గణపతి పూజలు



మునుగోడు ఆగష్టు 29 నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని హనుమాన్ నగర్ కాలనీ మూడు రోజు పూజ కార్యక్రమం చేసిన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్ లక్ష్మీ దంపతులు కమిటీ సభ్యులు కడారి రమేష్, ఏరుకొండ నాగరాజు, చింతకాయల శివరాజు, పండు, శివ, ధన్, సాగర్, ప్రసాద్, బిల్ల,పూజరి మునుగాల శ్రీనివాస్ చారి, మహిళాలు తదితరులు పాల్గొన్నారు...

# మోటకొండూరు పెద్ద వాగుపై నూతన బ్రిడ్జి నిర్మించాలి



మోటకొండూరు: ఆగస్టు 29(నిజం చెపుతాం) భారతీయ జనతా పార్టీ మోటకొండూరు మండల శాఖ అధ్యక్షుడు యెల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాటేపల్లి వాగు మోటకొండూరు పెద్ద వాగుపై బ్రిడ్జి నిర్మాణం కొరకు స్థానిక మండల అధికారికి ఎంపీడీవోకు, ప్రాథమిక పాఠశాలలో మౌలిక సదుపాయాలు గురించి సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి తడిసిన మల్లా రెడ్డి, పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ...ప్రతి ఏడాది వర్షాకాలంలో కాటేపల్లి నుంచి మోట కొండూరుకు వచ్చే మార్గంలో ఉన్న వాగుల వల్ల ప్రాంతా ప్రజలు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి,వాగులు పొంగిపొర్లడం వల్ల రాకపోకలు సాగడం లేదు,కాబట్టి ఇట్టి వాగులపై వెంటనే బ్రిడ్జిలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది,అదేవిధంగా ఎంపీడీవో ఆఫీస్ నూతన భవనం,ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు మౌలిక వసతులలో కలుగుతున్న ఇబ్బందుల గురించి తెలుసుకొని ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిర్రా రవీందర్,అనంతుల పాండురంగా రెడ్డి,పల్లా జితేందర్ రెడ్డి,గాజుల బాలరాజ్ గౌడ్,మల్లా అశోక్,భూమండ్ల సతీష్,పేరబోయిన నరేష్,శివశంకర్ జూలికపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఆలేరులో డ్రైడే ఫ్రైడే




ఆలేరు ఆగస్టు 29 (నిజం చెపుతాం) కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆలేరు పట్టణంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘ కమిషనర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ పౌరులు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ,తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగంగా కొనసాగుతున్నాయి. పరిశుభ్రతతో పాటు పౌరుల సహకారం ఎంతో అవసరమని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ మేనేజర్ బి. జగన్ మోహన్,వార్డు ఆఫీసర్లు,ఆర్పీలు,పారిశుద్ధ్య కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో తెలుగు భాష దినోత్సవ మరియు స్పోర్ట్స్ డే వేడుకలు..

శేరిలింగంపల్లి, ఆగస్టు 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ “బి. బ్లాకు లో లేనిదే స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ లో తెలుగు భాషా దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ సుధా మాట్లాడుతూ . గురజాడ గుర్రం జాషువా. శ్రీ శ్రీ దాశరధి కృష్ణమా చార్య, రంగాచార్య. సినారె. కృష్ణ దేవారాయాలు. బ్రాహ్మణ పోతన్న వంటి కవులను సాహితీ పోషకులు. భాష పరిశోధకుల చిత్రపటాలు ప్రదర్శించి వారి గురించి తెలియజేయడం జరిగింది అని అన్నారు. గిడుగు రామ్మూర్తి పంతులు గ్రాంధికములో ఉన్న సాహిత్యాన్ని ప్రజల వాడక భాషలోకి తీసుకొచ్చారని తెలుగు భాష కోసం 30 సంవత్సరాల ఉద్యమం చేశారని దేశభాషలందు తెలుగు లెస్స . తేనె కన్నా తీయనిది తెలుగు భాష అని శ్రీకృష్ణదేవరాయలు మెచ్చుకున్నారని అమ్మ నేర్పిన భాష అమ్మలాంటి తెలుగు భాషను ఎవరు మరువకూడదని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులతో స్పోర్ట్స్ డే వేడుకలు నిర్వహించారు పిల్లల ఎదుగుదలకు ఆటలు ఎంతో ఉపయోగపడుతుందని చదువుతోపాటు పిల్లలకు ఆటలు ఎంతో అవసరమని మానసికంగా శరీరకంగా కలిగే లాభాల గురించి తెలిపారు, కార్యక్రమంలో అధ్యాపకులు. పి టి సురేందర్. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు



హుజూర్ నగర్ ఆగస్టు 28 నిజం చెపుతాం న్యూస్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో జాతీయ క్రీడా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాకీ మాంత్రికిడు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ ను కట్ చేసి మిఠాయిలు పంచారు. హాకి క్రీడలో తన క్రీడా నైపుణ్యంతో దేశానికి ఒలంపిక్స్ లో బంగారు పతకాలను సాధించి దేశ కీర్తిని ప్రపంచమంత వ్యాప్తింపజేశారని ప్రిన్సిపల్ పోసాని వెంకటరమణారావు అన్నారు. విద్యార్థులు కూడా తమ నైపుణ్యాలతో కీర్తి ప్రతిష్టలు సాధించాలని అన్నారు. అనంతరం పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డీన్ ప్రేమ్ సాగర్, శ్రీనివాస్ రెడ్డి, నాగ కన్య,సంధ్య, కవిత, నవీన్ కుమార్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ లో ఘనంగా నందమూరి హరికృష్ణ వర్ధంతి వేడుకలు..



శేరిలింగంపల్లి, ఆగస్టు 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – తెలుగు దేశం వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు తనయుడు చైతన్య రథసారథి, నటులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రవాణా మంత్రి గా, ఎంపీ గా సేవలు అందించినదివంగత నందమూరి హరికృష్ణ వర్ధంతి ఆగష్టు 29 సందర్భంగా శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని మియాపూర్ ఆర్.బి.ఆర్ కాంప్లెక్స్ లో తెలుగుదేశం పార్టీ నాయకులు, పార్టీ అభిమానుల సమక్షంలో తెలుగు దేశం పార్టీ నాయకులు ఎం ఆర్ కే చౌదరీ నందమూరి హరికృష్ణ చిత్ర పటానికి పూల మాల తో సత్కరించి ఆయన కి ఘనంగా నివాళులు అర్పించారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో మంత్రి గా పార్టీ ప్రచారం లో తండ్రి ఎన్టీఆర్ కి చైతన్య రథం సారథి గా విశిష్టమైన సేవలు అందించిన హరి కృష్ణ ఆగష్టు 29, 2018 మరణించిన నేటి కి తెలుగు సినిమా, రాజకీయ రంగాలలో తన సేవల ద్వారా చిరస్మరణీయులు గా అందరి హృదయాలలో నిలిచి ఉన్నారని అటువంటి నటుడు, రాజకీయ నాయకులు హరికృష్ణకి నివాళి అర్పించడం జరిగింది అని ఈ సందర్భంగా ఎం. ఆర్ కే చౌదరీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ కే చౌదరీ తో పాటు ఎస్ ప్రసాద్, సి హెచ్. రవి కుమార్, నర్సింలు, శేఖర్ నాయుడు, కర్రి నాని తదితరులు పాల్గొన్నారు.

# ఏబిఆర్ఎస్ఎం సహకారంతో శ్రీదేవి ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ 2020...






గండిపేట్, ఆగస్టు 29 (నిజం చెపుతాం): ఏబిఆర్ఎస్ఎం సహకారంతో శ్రీదేవి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయులకు నాణ్యత హామీలు ఉన్నత విద్య కోసం ఎన్ఈపి 2020 యొక్క సవాళ్లు మరియు ప్రభావం అనే అంశంపై ప్రసంగాన్ని కళాశాల సలహాదారులు డాక్టర్. టి. రవీందర్ రెడ్డి తెలిపారు. ఎన్ఈపి 2020 విధానాలు, ప్రాజెక్టు ఆధారిత అభ్యాసం, డిజిటలైజేషన్, అనుభవ పూర్వక అభ్యాసము, నైపుణ్య అభివృద్ధిని ప్రోత్సహించడం గురించి వివరించారు. ఎన్ఈపి 2020లో సమగ్ర అభివృద్ధి కేంద్రంగా ఉందని, ఇది అభ్యాసకులను వ్యక్తిత్వం, ధైర్యం, సామర్థ్యంతో పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. విద్య మరియు వ్యక్తిగత వృద్ధిని సమతుల్యం చేస్తూ సామాజిక సవాళ్లను పరిష్కరించగల బాధ్యతాయుతమైన పౌరులను అభివృద్ధి చేయడానికి విలువ విద్య, సార్వత్రిక, మానవ విలువలు, యోగ, క్రీడలు మరియు సమాజ నిశ్చితార్థ ప్రాజెక్టులపై కోర్సులు సమగ్రపరచ బడ్డాయి అని తెలిపారు. కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్. ఏ. నర్మద, డీన్ లు, శాఖాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రారంభం..






**- జిల్లా డిసిసిబి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 29 (నిజం చెపుతాం)శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి,జిల్లా డిసిసిబి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ప్రారంభించారు.జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లో ఏర్పాటుచేసిన స్థిల పలకాన్ని ఆవిష్కరించి నూతన జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి బ్యాంకులో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి రెడ్డి గారికి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి కి పూల మొక్కలు ఇచ్చి శాలువాలు కప్పి ఘనంగా స్వాగతం పలకడం జరిగింది.జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ మహబూబ్ నగర్ వనపర్తి బ్రాంచ్ లో ఆధునిక కాలానికి అనుగుణంగా కంప్యూటర్ సెక్షన్లు మరియు ఏటీఎం మిషన్ ఏర్పాటు చేయడం జరిగింది కావున వనపర్తి నియోజకవర్గ రైతులు ప్రజలు నూతన బ్యాంకు ఖాతాను తీసుకొని సద్వినియోగం చేసుకోగలరని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు వనపర్తి పట్టణ అధ్యక్షులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పట్టా పాస్ పుస్తకాల ముఠా గుట్టు రట్టు





మహబూబాబాద్, క్రైమ్ రిపోర్టర్,ఆగస్టు, 29 (నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లాలో కురవి పోలీస్ స్టేషన్ పరిధి నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాలు తయారు చేసి రైతులను మభ్యపెట్టి, లోన్లు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్న ముఠాను అరెస్టు చేసిన జిల్లా పోలీసులు కురవి మండల కేంద్రంలో ఈ ముఠా రైతులకు నకిలీ పాస్ పుస్తకాలు తయారు చేసి, ఒక్కో పాస్‌బుక్‌కి రూ.10,000 వసూలు చేసి, వివిధ బ్యాంకులలో లోన్లు ఇప్పిస్తున్నట్లు తిరుగుతున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేయడం జరిగింది. మూడ్ బాలాజీ వయసు: 35, మచ్చ్యా తండా, కురవి.బానోత్ హరికిషన్,వయసు: 45, కస్నా తండా, అమంగల్. బానోత్ వర్జన్, వయసు:36 ఓబ్లాపురం గ్రామం, జాఫర్‌గడ్. మహబూబాబాద్ జిల్లా పోలీసులు . వారి వద్ద నుండి స్వాధీనం చేసిన వస్తువులు:రెండు కంప్యూటర్లు రెండు ప్రింటర్లు ఒక ల్యాప్‌టాప్16 నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాలు ఈ ముఠా రైతులకు “మీకు ఎక్కువ లోన్ ఇప్పిస్తాం, కానీ ఖర్చు అవుతుంది” అని చెప్పి, ఒక్కో పాస్‌బుక్‌కు రూ.10,000 తీసుకొని నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాలు తయారు చేసింది. వీటి ఆధారంగా యూనియన్ బ్యాంక్, కురవి బ్రాంచ్‌లో ఒకరికి యూనియన్ బ్యాంక్, డోర్నకల్ బ్రాంచ్‌లో ఆరుగురికి యూనియన్ బ్యాంక్, మహబూబాబాద్ బ్రాంచ్‌లో ఒకరికి కెనరా బ్యాంక్, మహబూబాబాద్ బ్రాంచ్‌లో ముగ్గురికి ఇలా మొత్తం రూ.16,90,000/- విలువైన లోన్లు మంజూరు అయ్యేలా చేశారు దొంగ పాస్ పుస్తకాల కేసును.. సుమోటోగా బుక్ చేసి విచారణ జరిపి నిందితులను అదుపులోకి తీసుకున్నాం,ఇంకా కొంతమంది నిందితులు పరారీలో ఉన్నారు. ఈ ఘటనపై విచారణ కొనసాగుతోంది, ఈ ముఠాతో సంబంధం ఉన్న మిగతా వారిని కూడా అరెస్టు చేస్తామని డి.ఎస్.పి తిరుపతి రావు మీడియా సమావేశంలో తెలిపారు.ఈ సమావేశంలో రూరల్ సీఐ సర్వయ్య సిసిఎస్ ఇన్స్పెక్టర్ ం, కురవి ఎస్సై సతీష్ ,సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సమస్యల పరిష్కారానికై సెప్టెంబర్ 1న బిజెపి జిల్లా కలెక్టరేట్ ముట్టడి...





**- బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 29 (నిజం చెపుతాం)నేడు బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా నూతన పదాధికారుల సమావేశం నిర్వహించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాట్లాడుతూ 6 గ్యారంటీలు 421 హామీల మాటున తెలంగాణ ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండేళ్లయిన ఒక్క హామీ కూడా అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిందని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక చేతులెత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి హైకోర్టు మొట్టికాయలతో సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థలకు నోటిఫికేషన్ విడుదల చేస్తే బిజెపి పార్టీ వార్డు మెంబర్ సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పిటిసి మున్సిపల్ ఎన్నికలకు బిజెపి సిద్ధంగా ఉందని వార్డు మెంబర్ నుంచి జిల్లా పరిషత్ వరకు ఒక స్థానానికి ఆరుగురు అభ్యర్థుల జాబితా జిల్లా పార్టీకి చేరిందని పదేళ్ల టిఆర్ఎస్ రెండేళ్ల కాంగ్రెస్ పాలనకు విసిగిపోయిన తెలంగాణ ప్రజలు రాష్ట్రంలోప్రత్యామ్నాయ వేదికగా బిజెపిని విశ్వసిస్తున్నారని నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి లరెడ్డి వెంకట్ రెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌని హేమారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్.

# సాయి నగర్ కాలనీలో వినాయక పూజ

జడ్చర్ల ఆగస్టు 29 (నిజం చెపుతాం) జడ్చర్ల కేంద్రంలోని సాయి నగర్ కాలనీ లో వినాయక చవితి పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు కాలనీవాసులు పాల్గొని భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు పాలాది రమేష్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఐశ్వర్యంతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. . ఇలాంటి కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తాయని, ముఖ్యంగా యువత వాటిని కొనసాగించాలని సూచించారు.అనంతరం తీర్థ ప్రసాదాలని అక్కడ ఉన్న భక్తులకు పంచారు ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పాలాది రమేష్ కాలనీవాసులు అశోక్ రెడ్డి నరేష్ చంటి పరమేశ్వర్ రెడ్డి రాఘవేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సతీష్ నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# క్రీడలు జీవితంలో భాగం కావాలి...

**- సీఐ కమలాకర్**

జడ్చర్ల ఆగస్టు 29, (నిజం చెపుతాం)ప్రతి మనిషి జీవితంలో క్రీడలు దైనందిక జీవితంలో భాగం కావాలని జడ్చర్ల సీఐ కమలాకర్ అన్నారు. శుక్రవారం కోడుగల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ క్రీడలు డే ను పురస్కరించుకుని పాఠశాల హెచ్ఎం మారేపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యార్థులకు 3కే రన్ కమ్ ర్యాలీని జెండా ఊపి శుక్రవారం జడ్చర్ల సిఐ కమలాకర్, ఎంఈవో మంజులదేవిలు ప్రతిరూపం. విద్యార్థుల ఉత్సాహభరితంగా పరుగులు తీయడం పాఠశాల పరిసర విశేష ఆకర్షణగా నిలిచింది. నేటి తరానికి క్రీడలు అత్యంత అవసరం. ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండాలంటే ప్రతి విద్యార్థి ప్రతిరోజూ కనీసం ఒక ఆటలోనైనా పాల్గొనాలి. క్రీడలు జీవితంలో విజయానికి మార్గం చూపుతాయి అని సీఐ కమలాకర్ అన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యానికే కాకుండా, విద్యార్థులలో క్రమశిక్షణ, పోటీ భావన, సహనశక్తి, జట్టు స్ఫూర్తి వంటి విలువలను పెంపొందిస్తాయి. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యతనివ్వడం వలన సమగ్ర వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుంది ఎంఈఓ మంజుల దేవి చెప్పారు. అనంతరం 3కె రన్‌లో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సీఐ కమలాకర్ బహుమతులు, సర్టిఫికెట్లు కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగేశ్వర్, పిడి రవికుమార్, అశోక్, ట్రైబల్ ఫేర్ ప్రిన్సిపాల్ రజిని రాగలత, గ్రామస్థులు నవీన్ రెడ్డి, సాయిరెడ్డి, మన్నన్, ఉపాధ్యాయులు షాహినాపర్వీన్, కృష్ణయ్య, అమరేందర్ రెడ్డి, స్లీవారెడ్డి, ఉమాదేవి, శశిధర్, అనసూయ, కరుణాకర్, గోవర్ధన్, శ్రీనివాస్ శెట్టి, ఆంజనేయులు, బాలచంద్రుడు మల్లికార్జునలింగం, కృష్ణ, అంజలిదేవి, తాహెర్, స్ఫూర్తి, లావణ్య విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, జరుగుతున్నాయి.



# క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సాధ్యం

తొర్రూరు ఆగస్టు 29 (నిజం చెప్పుతాం) ప్రతి ఒక్కరూ క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు సులభతరమవుతాయని మేరా యువ భారత్ జిల్లా కోఆర్డినేటర్ బానోతు వీరన్న నాయక్ తెలిపారు భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని మేరా యువభారత్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరిటెండెంట్ బానోతు దేవి లాల్ ల ఆదేశానుసారం జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు శుక్రవారం డివిజన్ కేంద్రంలోని సంక్షేమ బాలురవసతి గృహంలో నిర్వహించారు. ధ్యాన్చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాజీ జాతీయ కబడ్డీ క్రీడాకారుడు, పీడీ ప్రవీణ్ రెడ్డిని సత్కరించారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో వీరన్న నాయక్ మాట్లాడుతూ....విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యం వెలికి తీయడం కోసం పాఠశాల స్థాయి నుంచే క్రీడలను ప్రోత్సహించాలని తెలిపారు. విద్యార్థులు తమకు నచ్చినక్రీడలో ఆసక్తి పెంచుకుని ప్రావీణ్యం పొందితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రభుత్వం క్రీడలకు ప్రోత్సాహం ఇస్తుందన్నారు. విద్యతో ఆటో క్రీడా పాలసీ తీసుకువచ్చి క్రీడాకారుల ప్రమాణాలు పెంపొందించడం కోసం కృషి చేస్తుందన్నారు. పాఠశాల స్థాయి నుంచి క్రీడల్లో ప్రోత్సహిస్తే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని ఆ దిశగా పీఈటీలు కృషి చేయాలన్నారు. భారత హాకీ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ధ్యాన్ చంద్ 1928, 1932, 1936 ఒలంపిక్స్ లో పాల్గొని దేశం స్వర్ణాలు గెలవడానికి కీలకంగా వ్యవహరించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు లూనావత్ అఖిల్ నాయక్, ప్రతినిధులు బాలు, బిక్షపతి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మహిళ మృతి

**- మృతికి కారణమైన వ్యక్తి అరెస్ట్: మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**




మహబూబాబాద్, క్రైమ్ రిపోర్టర్, ఆగస్టు, 29 ( ని జ ం న్యూస్ )మహబూబాబాద్ టౌన్ పిఎస్ పరిధిలో 23-08-2028, శనివారం రోజున బయ్యారం మండలం పెంకు తండాకు చెందిన దరావత్ రమేష్ అనే వ్యక్తి తనకు వ్యక్తిగతంగా పరిచయం ఉన్న మహబూబాబాద్ సిపిఐ కాలనీకి చెందిన మహిళను తనయొక్క టూ వీలర్ పై ఎక్కించుకొని మహబూబాబాద్ నుండి కురవికి తీసుకెళ్తుండగా స్థానిక సాలార్ తండ సమీపంలో వారి ఇరువురికి వాగ్వాదం పెరగడంవల్ల, తాను నడుపుతున్న బండిని అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వల్ల, వెనుక కూర్చున్న మహిళ బండిపై నుండి క్రిందపడగా ఆ మహిళకు తీవ్రగాయాలు అయినవి వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ నిన్న అనగా 28-08-2025 రోజున మరణించగా, మహిళా మృతికి కారణమైన నిందితున్ని ఈ రోజు అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించడమైనదని ఇన్స్పెక్టర్ గట్ల మహేంద్ర రెడ్డి తెలిపారు.

# సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలి



**-ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి**

తొర్రూరు ఆగస్టు 29 (నిజం చెప్పుతాం)ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని,విరమణ అనంతరం సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలని తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు.తొర్రూరు మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీపాద నిరంజన్ పదవీ విరమణ కార్యక్రమం శుక్రవారం మండలంలోని వెలికట్ట శివారు రామా ఉపేందర్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు.నిరంజన్ ను ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, మార్కెటింగ్ శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ వి. శ్రీనివాస్,సహచర ఉద్యోగులు,ఆయా సంఘాల నాయకులు,స్థానికులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పదవి విరమణ ఉద్యోగానికి మాత్రమేనని శేష జీవితం కుటుంబంతో గడిపేందుకు, సామాజిక సేవకు అంకితం చేయాలని కోరారు. నిరంజన్ అంకితభావం గల ఉద్యోగి అని, విధి నిర్వహణలో క్రమశిక్షణగా మెలిగేవాడని తెలిపారు. ఉద్యోగ ధర్మాన్ని మూడు దశాబ్దాలకు పైగా త్రికరణ శుద్ధితో నిర్వహించారని గుర్తు చేశారు.అంకిత భావంతో పనిచేసిన ఉద్యోగులను ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని తెలిపారు. పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ మాట్లాడుతూ..వ్యవసాయ మార్కెట్ అభివృద్ధిలో కార్యదర్శి కీలకంగా వ్యవహరిస్తాడని,ఆ కోవలోనే కార్యదర్శి నిరంజన్ అంకితభావంతో పనిచేశాడని కొనియాడారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భట్టు నాయక్, మామునూరు ఏసిపి వెంకటేష్, మార్కెటింగ్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖురం, మార్కెటింగ్ విభాగం ఈఈ ఎల్లేష్, డి ఎం ఓలు వెంకటేశ్వర్లు, సంతోష్ కుమార్, వరంగల్ మార్కెట్ కార్యదర్శి గుగులోతు రెడ్డి, టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఖమ్మం పెన్షనర్స్ కార్యదర్శి జెల్లా వెంకటేశ్వర్లు,ఖమ్మం టిఎన్జీవో మార్కెట్ కమిటీ అధ్యక్షులు కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సంపేటలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నేషనల్ స్పోర్ట్స్ డే వేడుకలు



**- వాకర్స్ అసోసియేషన్ సంఘం ఉపాధ్యక్షుడు పెండెం సదానందం**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 29(నిజం న్యూస్)నర్సంపేటలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేషనల్ స్పోర్ట్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ఉపాధ్యక్షుడు పెండెం సాధనందం మాట్లాడుతూ %-% క్రీడలు శారీరక ఆరోగ్యానికి తోడు మానసిక ఉల్లాసాన్నిచ్చే శక్తివంతమైన సాధనం. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో క్రీడలను భాగం చేసుకోవడం ద్వారా అనారోగ్యాలను దూరం చేసుకోవచ్చు, జీవితాన్ని ఉల్లాసంగా మార్చుకోవచ్చు అని పిలుపునిచ్చారు.అలాగే వ్యాయామ ఉపాధ్యాయుడు రవి మాట్లాడుతూ %-% క్రీడలు కేవలం ఆటలకే పరిమితం కావు. అవి క్రమశిక్షణ, పట్టుదల, సహనం, జట్టు భావనలను పెంపొందిస్తాయి. సమాజంలో సానుకూల మార్పులు రావడానికి, యువత సృజనాత్మకతను వెలికితీయడానికి క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయి అని వివరించారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, స్థానిక క్రీడాకారులు, క్రీడాభిమానులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నేషనల్ స్పోర్ట్స్ డే వేడుకలను విజయవంతం చేశారు. పాల్గొన్నవారందరికీ సంఘం ధన్యవాదాలు తెలిపింది.

# గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో.. పెద్దపల్లి ఎం.పీ గడ్డం వంశీకృష్ణ మీడియా సమావేశం





రామగుండం ఆగస్టు 29, (నిజం న్యూస్)గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో.. ఎంపీ మాట్లాడుతూ..తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా సమస్యపై పార్లమెంటులో ప్రస్తావించడం జరిగింది.తెలంగాణకు వచ్చే కోటాను పూర్తిస్థాయిలో అందించాలని కేంద్ర మంత్రులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.తొమ్మిది లక్షల టన్నుల యూరియాకు గాను, నాలుగున్నర లక్షల టన్నులను మాత్రమే ఇచ్చారు.విదేశాల నుండి రావలసిన 30 లక్షల టన్నుల యూరియా రాలేదని మంత్రులు తెలపడం జరిగింది.కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న చర్యల మూలంగా విదేశీ నుండి యూరియా రావడం లేదు.తెలంగాణ రాష్ట్రానికి 50 వేల టన్నుల యూరియాను అందించడం జరుగుతుందని,నడ్డా ఒప్పుకోవడం జరిగింది.వచ్చే వారం పది రోజుల్లో..25 వేల టన్నుల యూరియాను రాష్ట్రానికి అందిస్తామని చెప్పారు.ఇప్పటికే,రామగుండం ఎరువుల కర్మకారాన్ని సందర్శించి కర్మకారంలో ఏర్పడిన లోపాలను తెలుసుకోవడం జరిగింది.కర్మగారంలో తలెత్తిన లోపాలను సవరించి ఉత్పత్తి దశలోకి తీసుకురావాలని ఆదేశించడం జరిగిందిఅధికారుల నిర్లక్ష్యంతో..ప్లాంట్ లో సాంకేతిక లోపాలు తలెత్తుతున్నాయని కేంద్ర మంత్రులకు వివరించడం జరిగిందిదేశ ప్రధాని గ్రౌండ్ లెవల్ లోకి వచ్చి,ఫ్యాక్టరీలో జరిగే లోపాలపై సమగ్ర విచారణ జరిపించాలిబాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి.రామగుండం విమానాశ్రయంపై ఇప్పటికే కేంద్ర మంత్రులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ కు ఎనిమిది నుంచి పది విమానాశ్రయాలు ఉంటే..తెలంగాణలో మాత్రం ఒకే ఒక విమానాశ్రయం ఉందని వివరించడం జరిగింది.రామగుండం ప్రజల చిరకాల కోరిక నెరవేర్చేందుకు చర్యలు చేపడుతున్నాం.రామగుండంలో..ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మించాలని, పార్లమెంటులో ప్రస్తావించడం జరిగింది.త్వరితగతిన టెండర్ ప్రక్రియ పూర్తిచేసి, ఆసుపత్రిని నెలకొల్పాలని కోరడం జరిగింది.పాలకుర్తి మండలం కన్నాల పై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కేంద్ర మంత్రులను రైల్వే అధికారులను కలవడం జరిగింది.80 కోట్ల నిధులతో.. నిర్మాణానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది.త్వరితగతిన పనులను ప్రారంభించి,ప్రజా రవాణా మెరుగు పడేలా చూస్తాం.తెలంగాణ పై కేంద్రం చిన్న చూపు చూస్తుంది.ఎన్నికల సమయంలో..ఈ ఎస్ ఐ ఆసుపత్రి కి హామీ ఇచ్చాను.దీని కోసం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రుల కలిసి సమస్యలను వివరించాను.దీంతో స్పందించిన కేంద్ర ప్రభుత్వం వెంటనే 150 కోట్లతో..ఈ ఎస్ ఐ ఆసుపత్రి టెండర్ పనులకు పిలిచింది.ఫ్లడ్ ఏరియాల్లో మునిగిన పంట పొలాలకు ప్రభుత్వం నష్ట పరిహారం అందిస్తుంది.వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.బిజెపి ప్రభుత్వం ఓటు చోరీ చేసిందని,రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారు.ప్రజల్లో ఉనికి లోల్పుతమనే భయం బిజెపికి పట్టుకుందిప్రశ్నించే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.అంబెద్కర్ ఇచ్చిన ఓటు హక్కు ను కాపాడేందుకు,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాడుతాం.భారీ వర్షాల కారణంగా..ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.ఎలాంటి సహాయం కావాలన్న అధికారులను, ప్రజాప్రతినిధులకు సమాచారం అందించండి.

# డబుల్ బెడ్రూంలలో అనర్హులను ఉండనివ్వం.. అర్హులకు అన్యాయం జరగనివ్వం



జడ్చర్ల ఆగస్టు 29, (నిజం చెపుతాం) డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా బీఆర్ఎస్ నేతలు అనర్హులకు అమ్ముకున్నారు ఇప్పుడు అనర్హులను రెచ్చగొట్టాలని చూస్తున్నారుఅసమర్థుడనే బిరుదు లక్ష్మారెడ్డికే సరిపోతుందిలక్ష్మారెడ్డి మా అమ్మ, అన్నను విమర్శించినా నేను పట్టించుకోలేదుఏ నాడూ లక్ష్మారెడ్డి ని వ్యక్తిగతంగా విమర్శించలేదువయసులో నా కంటే పెద్దవాడని ఇప్పటికీ గౌరవిస్తున్నాముడా నిధుల మళ్లింపు ముమ్మాటికీ నిజమే ఎవరితోనైనా ముందుండి పోరాడుతా..కార్యకర్తలను అడ్డంపెట్టుకొని రాజకీయం చేయడం నాకు రాదు.ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టీకరణజడ్చర్లలో కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు, కొత్త రేషన్ కార్డుల పంపిణీ నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లలో అనర్హులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండనివ్వమని, అదే సమయంలో అర్హులైన వారెవరికీ అన్యాయం జరగనివ్వమని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేసారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్రూం ఇళ్లను కూడా అమ్ముకున్నారని, అయితే తాము మాత్రం ప్రతి ఇల్లు కూడా అర్హులకే దక్కేలా చూస్తామని పేర్కొన్నారు.శుక్రవారం జడ్చర్ల కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్‌లో కల్యాణ లక్ష్మి %-% షాదీ ముబారక్ చెక్కులు, నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మూడ నిధులను మహబూబ్ నగర్ కి మళ్లించ లేదని, దానికి కోసం తాను సంతకం పెట్టలేదని పదేపదే చెప్తున్నారని, అయితే ముడా నిధుల మళ్లింపు ముమ్మాటికీ నిజమని చెప్పారు. లక్ష్మారెడ్డి పెట్టిన సంతకాన్ని ఆధారాలతో చూపిస్తున్నానని తెలిపారు. జడ్చర్ల మున్సిపాలిటీలోని డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో జడ్చర్లకు సంబంధం లేని ఇతర ప్రాంతాల వ్యక్తులకు కేటాయించి, ఇప్పుడు వారిని తాను వారిని బయటికి వెళ్ళమని చెప్తే పెట్రోల్ పోసుకోమంటూ లక్ష్మారెడ్డి అనర్హులను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అవినీతి జరగకుండా నిజమైన లబ్ధిదారులకే కేటాయిస్తామని తెలిపారు. లక్ష్మారెడ్డి తన కుటుంబంలో తన తల్లి, అన్న గురించి విమర్శలు చేశారని, అయితే తాను మాత్రం ఏరోజు లక్ష్మారెడ్డిని వ్యక్తిగతంగా విమర్శించలేదని చెప్పారు. ఇప్పుడు కూడా వయసులో తన కన్నాపెద్దవారిని తాను లక్ష్మారెడ్డిని గౌరవిస్తున్నానని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. "ఇన్ని సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయంలో పనిచేశావు, జడ్చర్ల నియోజకవర్గంలో వంద పడక ఆసుపత్రిని నాలాలో కట్టించావు, పైగా నీవు అందులో వైద్య సిబ్బంది లేదని అంటున్నావు, మరి ఆసుపత్రిని ప్రారంభించే ముందు అందులో వైద్య సిబ్బంది కొరత ఉందని నీకు గుర్తు లేదా' అని లక్ష్మారెడ్డిని సూటిగా ప్రశ్నించారు. అందుకే లక్ష్మారెడ్డి కి తాను అసమర్ధ మాజీ ఎమ్మెల్యేగా బిరుదు ఇచ్చానని చెప్పారు. అంతేకాదు విద్యుత్ శాఖ మంత్రిగా, వైద్య శాఖ మంత్రిగా పనిచేసి జడ్చర్ల నియోజకవర్గాన్ని ఏం అభివృద్ధి చేశారని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. "కనీసం జడ్చర్ల నియోజకవర్గానికి ఒక్క సబ్ స్టేషన్ అయినా మంజూరు చేయించావా, వైద్య మంత్రిగా ఉండి వంద పడకల ఆసుపత్రిలో సరైన సౌకర్యాలను కల్పించలేకపోయిన నీవు నా గురించి మాట్లాడుతున్నావని" విమర్శించారు. తాను చెప్పానంటే అది పూర్తి చేసే వరకు నిద్రపోనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. "తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికే ప్రాధాన్యత ఇస్తోంది. ప్రతి పేద కూతురి వివాహం ఆర్థిక ఇబ్బందుల వలన ఆగిపోకూడదనే దృష్టితో సీఎం రేవంత్ రెడ్డి గారు కల్యాణ లక్ష్మి %-% షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఈ పథకాల ద్వారా ఇప్పటికే వేలాది మంది లబ్ధి పొందుతున్నారని చెప్పారు. ఇక్కడ లబ్ధిదారులకు పంపిణీ చేసిన చెక్కులు వారి కుటుంబాలకు ఒక మద్దతుగా నిలుస్తాయని పేర్కొన్నారు. అలాగే, రేషన్ కార్డులు పేద కుటుంబాలకు జీవనాధారంగా మారుతున్నాయని తెలిపారు. ఎవరూ ఆకలితో ఉండకూడదన్న సంకల్పంతో ప్రభుత్వం అర్హులందరికీ న్యాయం చేస్తూ కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తోందనీ ఎమ్మెల్యే వివరించారు. అర్హులెవరికీ అన్యాయం జరగకుండా ప్రతి ఒక్కరికీ కార్డులు ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలను చేరవేయడం, ప్రతి పేద కుటుంబానికి అండగా నిలవడం %-% అదే మా లక్ష్యంమని ప్రస్తావించారు. మీ అందరి ఆశీస్సులు, సహకారం ఉంటే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తాను" అని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబం సుఖంగా జీవించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేయాలి



తొర్రూరు ఆగస్టు 29(నిజం చెప్పుతాం) మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్ కోరారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతిభవనంలోముదిరాజ్ మహాసభ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ తో కలిసి సహదేవ్ మాట్లాడారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ కులస్తులకు ఎంపీపీ, జెడ్పిటిసి, సర్పంచ్, ఎంపీటీసీ వంటి పదవులు కేటాయించాలని కోరారు. అకాల వర్షాలతో చెరువులు కుంటలు తెగి మత్స్య సంపద కొట్టుకుపోయిందని, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలన్నారు. మత్స్య కార్మికులకు పెన్షన్లు, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. అభయ హస్తం లో భాగంగా కాంగ్రెస్ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ -ఏ కి మార్చుతామని హామీ ఇచ్చారని,దానికి కట్టుబడి ఉండాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. సమస్యల సాధనకై ఈనెల 31న మహబూబాబాద్ లోని బాలాజీ గార్డెన్ లో ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించే విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.జిల్లా మత్స్య సహకార సంఘాల చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ మాట్లాడుతూ..ముదిరాజుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ముదిరాజ్ కో-అపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్- లిమిటెడ్ ఏర్పాటు చేస్తూ దానికి తగ్గట్టుగా నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు.రాష్ట్ర ముదిరాజ్ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ కు రూ. 3 వేల కోట్లు కేటాయించాలని కోరారు.తెలంగాణ మత్స్య అభివృద్ధి కొరకు తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ కు ఎన్నికలు నిర్వహించాలని,పాలక మండలి ఏర్పాటు చేయాలని వారు కోరారు. చెరువులపై మత్స్యకారులకు మాత్రమే హక్కులు ఉండే విధంగా చట్టం తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి అలువాల సోమయ్య,నాయకులు గంధం చంద్ర మూర్తి,శంకర బోయిన యాకన్న, పులుగుజ్జ మహేష్, కొండా వెంకన్న, పులుగుజ్జ రామచంద్రు, గుంటుక కుమార్, బాషబోయిన పూర్ణచందర్ కుంట రవి లు పాల్గొన్నారు.